RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 11 సంచిక : 33 మంగళవారం 09 - 09 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## మూసీ ప్రక్షాళన ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమవుతుంది



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఉస్మాన్ సాగర్ వద్ద గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన
- నగర ప్రజల దాహార్తి తీర్చడానికే ఈ పథకం తీసుకువచ్చామన్న ముఖ్యమంత్రి
- సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకు వెళతామని వ్యాఖ్య

మూసీ ప్రక్షాళన ద్వారా హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి సమస్య పరిష్కారమవడంతో పాటు, నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య కూడా తీరుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమంలో భాగంగా ఉస్మాన్ సాగర్ - మిగతా 2 లో

# రాజకీయ అంశాల్లో జోక్యం చేసుకోబోం

- సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంలో ఊరట
- రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పరువు నష్టం దావా కేసును కొట్టేసిన సుప్రీంకోర్టు
- రాజ్యాంగాన్ని మారుస్తున్నారంటూ ఎన్నికల్లో ప్రచారం చేయడంపై బీజేపీ పిటిషన్
- రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని, కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని సుప్రీంకోర్టు వెల్లడించింది
- రాజకీయ యుద్ధాలకు కోర్టులు వేదిక కాదన్న సుప్రీంకోర్టు



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా దాఖలు అయిన పరువు నష్టం దావా కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ రాష్ట్ర బీజేపీ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.గత సంవత్సరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్ రెడ్డి ప్రచారం చేయడంపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పిటిషన్ దాఖలు చేశారు. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టి వేసింది. - మిగతా 2 లో

## ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటింగ్‌కు దూరంగా బీఆర్ఎస్




- ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నట్టు బీఆర్ఎస్ సంచలన ప్రకటన
- రైతుల సమస్యలపై నిరసనగా ఈ నిర్ణయం
- తెలంగాణలో యూరియా కొరతను పట్టించుకోవడం లేదని ఆరోపణ
- ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరపున సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి బరిలో ఉన్నారు
- రైతుల సమస్యలకే తమ పార్టీ మొదటి ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టం

# జీ20 దేశాల్లో భారత్‌దే రికార్డ్

- నిరుద్యోగ రేటు కేవలం 2 శాతమే
- జీ20 దేశాల్లోనే అత్యల్పంగా భారత్‌లో నిరుద్యోగ రేటు
- కేవలం 2 శాతంగా ఉందని వెల్లడించిన కేంద్ర మంత్రి మాండవీయ
- ప్రపంచ ఆర్థిక వేదిక నివేదికను ఉటంకించిన మంత్రి
- ఎన్సీఎస్ పోర్టల్ ద్వారా అందుబాటులో 44 లక్షల ఉద్యోగాలు
- యువత కోసం రూ. 2 లక్షల కోట్లతో ఐదు కీలక పథకాలు
- మెంటర్ టుగెదర్, స్విక్కర్‌తో కేంద్ర కార్మిక శాఖ ఒప్పందాలు



భారతదేశం ఉద్యోగ కల్పనలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని, ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలైన జీ20 దేశాలతో పోలిస్తే మన దేశంలోనే నిరుద్యోగ రేటు అత్యల్పంగా ఉందని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక వేదిక - మిగతా 2 లో

## ఆధార్‌ను ఐడీ ప్రూఫ్‌గా ఆమోదించాల్సిందే

- ఎన్నికల కమిషన్‌కు సుప్రీంకోర్టు ఆదేశం
- ఆధార్- పౌరసత్వానికి ధ్రువీకరణ కాదు, స్పష్టం చేసిన సుప్రీం కోర్టు
- ప్రత్యేక సవరణ ప్రక్రియలో ఓటర్ల గుర్తింపును నిర్ధరించడానికి ఆధార్‌ను 12వ నిర్దేశిత పత్రంగా చేర్చాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది




# నేపాల్‌లో రణరంగం




- పోలీసుల కాల్పులు.. 9 మంది నిరసనకారులు మృతి, 42 మందికి గాయాలు
- సోషల్ మీడియాపై నిషేధానికి వ్యతిరేకంగా నేపాల్‌లో తీవ్ర నిరసనలు
- ఖాట్మండులో హింసాత్మకంగా మారిన యువత ఆందోళన
- నిషేధంతో పాటు ప్రభుత్వ అవినీతిపై కూడా యువత ఆగ్రహం
- పార్లమెంట్ ముట్టడికి యత్నం.. ఖాట్మండులో కర్ఫ్యూ విధింపు
- ఇతర ప్రధాన నగరాలకూ పాకిన ఆందోళనలు

# ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు

- టీటీడీ కొత్త ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్ నియామకం
- 11 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- ఐఏఎస్‌ల బదిలీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు గత కొన్ని రోజులుగా తీవ్ర కసరత్తు
- బాగా పని చేసిన వారిని ప్రోత్సహించేలా నిర్ణయం తీసుకోవాలని ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు
- ఇంకా జరగబోయే బదిలీలపై ప్రభుత్వ శాఖల్లోని అన్ని స్థాయిల్లో చర్చ జరుగుతోంది




రాష్ట్ర పాలనా యంత్రాంగంలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. 11 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐఏఎస్‌ల బదిలీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు గత కొన్ని రోజులుగా తీవ్ర కసరత్తు చేశారు. బాగా పని చేసిన వారిని ప్రోత్సహించేలా నిర్ణయం తీసుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు.బదిలీల్లో భాగంగా టీటీడీ ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్ నియామకం అయ్యారు. ఈయన గతంలోనూ టీటీడీ ఈవోగా పనిచేసిన విషయం తెలిసిందే. - మిగతా 2 లో

# మూడు భాషల విధానం హిందీని రుద్దడం కాదు

- కేంద్రం మూడు భాషల విధానంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు
- 'ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ 2025' కార్యక్రమానికి హాజరైన లోకేశ్
- జాతీయ విద్యావిధానానికి (ఎన్ఈపీ) పూర్తి మద్దతు
- తాను కూడా మూడు భాషలు నేర్చుకున్న విద్యార్థినేనని వెల్లడి
- పిల్లలకు ఇష్టమైన భాషను నేర్చుకునే స్వేచ్ఛ ఇవ్వాలని, దానిపై రాజకీయాలు చేయడం సరికాదని హితవు పలికారు



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానానికి (ఎన్ఈపీ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. కోయంబత్తూరులో 'ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ 2025' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఎన్ఈపీలోని మూడు భాషల విధానాన్ని గట్టిగా సమర్థించారు. ఈ విధానం హిందీని తప్పనిసరిగా రుద్దే ప్రయత్నం కాదని, విద్యార్థులు మూడు భాషలు నేర్చుకునేందుకు ప్రోత్సహించే మంచి అవకాశమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా లోకేశ్ తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. - మిగతా 2 లో

## ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం




- ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు జాక్‌పాట్
- డీఏ బకాయిలు విడుదల చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు
- మొదటి విడత బకాయిలు మాత్రమే విడుదల చేయడం గమనార్హం
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు పండుగ కానుక ముందే వచ్చేసింది
- చెల్లించాల్సిన బకాయిలు సుమారు ఆరు విడతలుగా చెల్లించాలని ప్రభుత్వం చూస్తున్నట్లు తెలుస్తోంది
- ప్రస్తుతం ఒక్కో ఉద్యోగికి రూ.40 వేలు నుంచి రూ.70 వేల వరకు సోమవారం బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం జమ చేసింది

# సంపాదకీయం

## వాణిజ్య పంటలతో గిరిజనులకు ఆదాయం



ఏజెన్సీ ప్రాంతాల్లో వాణిజ్య పంటల సాగు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి, అలాగే గిరిజన రైతుల జీవన ప్రమాణాల పెంపునకు కీలకపాత్ర పోషించనుంది. ప్రధానంగా అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, పాడేరు, పార్వతీపురం వంటి ప్రాంతాల్లో రబ్బర్, జీడిపప్పు, కాఫీ, పసుపు, మిరియాలు వంటి పంటల సాగుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ పంటలు వర్షాధారం, కొండ ప్రాంత వాతావరణానికి అనుకూలంగా ఉండటంతో పాటు, తక్కువ వ్యయంతో గిరిజనులకు దీర్ఘకాలిక ఆదాయం అందిస్తాయి. పంటల విలువ ఆధారిత ప్రాసెసింగ్, బ్రాండింగ్, ఎగుమతుల ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తరించి, స్థిరమైన ఆర్థికాభివృద్ధికి మార్గం సుగమం చేస్తాయి. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన ప్రాంతాల్లో వాణిజ్య పంటల సాగు అవకాశాలపై మరింత దృష్టి పెట్టింది. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనుల ఆదాయ మార్గాలను గణనీయంగా విస్తృతపరిచే అవకాశం ఉన్న వాణిజ్య పంటల సాగు, అవకాశాలు, సవాళ్లను ఓసారి పరిశీలిద్దాం.పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో కాఫీ సాగు ప్రస్తుతం 2,68,407 ఎకరాల్లో సాగవుతున్నా, అందులో 2,10,395 ఎకరాలు మాత్రమే ఉత్పత్తి ఇస్తున్నాయి. రాష్ట్రంలో వార్షిక ఉత్పత్తి సుమారు 25,000 మెట్రిక్ టన్నులు ఉన్నా, ఎకరాకు సగటు దిగుబడి 120 కిలోలే. ఇది జాతీయ సగటు 480 కిలోల కంటే నాలుగు రెట్లు తక్కువ. ప్రభుత్వం 2023%-%26 మధ్యలో 32,815 ఎకరాలను పునరుద్ధరించే లక్ష్యంతోపాటు, 2026%-%31 మధ్య మరో లక్ష ఎకరాలకు విస్తరించాలనే ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం కాఫీ ఉత్పత్తిలో 60శాతం 'డ్రై చెర్రీ' రూపంలోనే అమ్మటం కూడా పెద్ద సమస్యగా ఉంది. దీని వల్ల రైతులకు సరైన ధర లేక ఆదాయం కోల్పోతున్నారు. దీన్ని అధిగమించడానికి 10,000 చిన్న పల్పర్లు, 30 కమ్యూనిటీ ఎకో పల్పర్లు, 50 సోలార్ హైబ్రిడ్ డ్రైయర్లు, కాంక్రీట్ డ్రైయింగ్ యార్డులు, కాఫీ క్యూయరింగ్ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఏజెన్సీ ప్రాంతంలో రబ్బర్ సాగు ప్రస్తుతం కేవలం వెయ్యి హెక్టార్లలో మాత్రమే సాగవుతుండగా, 30 వేల హెక్టార్లకు పైగా అనువైన భూమి వాడుకలో లేదు. ఆంధ్రప్రదేశ్‌లో సగటు దిగుబడి హెక్టారుకు 1,000 కిలోలు ఉంది. ఇది జాతీయ సగటు 1,400%-%1,500 కిలోలు కంటే తక్కువ. కాబట్టి శాస్త్రీయ పద్ధతులు, సాంకేతిక సహాయం చాలా అవసరం ఉంది. ప్రారంభ సంవత్సరాల్లో పైనాపిల్, అల్లం, అరటి, పసుపు వంటి పంటలతో అంతర సాగు చేసి రైతుల ఆదాయం పెంచవచ్చు. ప్రభుత్వం 100శాతం సబ్సిడీతో నాట్లు, 5 ఏళ్లపాటు నిర్వహణ గ్రాంట్, రబ్బర్ బోర్డు అనుసంధానం వంటి విధానాలను అమలు చేసేందుకు కృతనిశ్చయంతో ఉంది. గిరిజన ప్రాంతాల్లో జీడిపప్పు 60 వేల హెక్టార్లలో సాగవుతోంది. దేశీయ, ఎగుమతి డిమాండ్ అధికంగా ఉండడంతో, రాష్ట్రంలో సాగు పెంచితే దిగుమతులు తగ్గించి, ఎగుమతులు పెంచే అవకాశం ఉంది. ప్రస్తుతం రాష్ట్ర సగటు దిగుబడి హెక్టారుకు 650 కిలోలు. వియత్నాం ఉత్పత్తి (1,200 కిలోలు) కంటే తక్కువ. నాలుగేళ్లలో సారవంతమైన నాట్లు, నీటిపారుదల వసతులు అందించి దిగుబడి రెండింతలు పెంచేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.ఆదివాసీ ప్రాంతాల్లో పసుపు పంట 21,987 ఎకరాల్లో సాగవుతున్నది. ప్రస్తుతం ఎకరాకు 1%-%1.2 టన్నుల దిగుబడి వస్తుండగా, జాతీయ సగటు 1.4 టన్నులు. దిగుబడి పెంపునకు రోమా, ప్రగతి వంటి అధిక దిగుబడి రకాల విత్తనాలు, వ్యాధి%-%కీటక రహిత నాట్లు, శాస్త్రీయ సాగు పద్ధతులు, జీవ ఎరువుల వాడకం కీలకం. ఏజెన్సీ ప్రాంతంలో పసుపు ప్రాథమిక ప్రాసెసింగ్‌లో పెద్ద లోటు ఉంది. క్లస్టర్ స్థాయి మౌలిక వసతుల కొరత, యాంత్రీకరణ లోపం, నిల్వ సదుపాయాల కొరత, మార్కెట్ అనుసంధానం లేకపోవడం వల్ల రైతులు తగిన ధర పొందడం లేదు. ఈ సమస్యలను అధిగమించడానికి మినీ ప్రాసెసింగ్ యూనిట్లు, పాలిషర్లు, బాయిలర్లు, డ్రైయింగ్ ప్లాట్‌ఫార్మ్‌లు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక మద్దతు, సబ్సిడీలు, బలమైన మార్కెట్ చానెల్స్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మిరియాల సాగు 1,68,000 ఎకరాల్లో జరుగుతున్నది. ప్రస్తుత దిగుబడి ఎకరాకు 150 కిలోలు, ఇంచుమించు జాతీయ సగటు 160 కిలోలకు దగ్గరగా ఉంది. అయితే క్లస్టర్ స్థాయిలో లాడర్లు, సోలార్ డ్రైయర్లు, డ్రైయింగ్ ప్లాట్‌ఫార్మ్‌లు, త్రెషర్లు వంటి పరికరాల కొరత, పచ్చి దశలోనే కోత కారణంగా నాణ్యత తగ్గడం, గ్రేడింగ్ ప్రమాణాలు పాటించకపోవడం, నిల్వ, మార్కెటింగ్ లోటు వంటి సమస్యలు ఉన్నాయి. ఈ లోటును భర్తీ చేయడానికి మినీ ప్రాసెసింగ్ యూనిట్లు, ఆధునిక పరికరాలు, శిక్షణా కార్యక్రమాలు, రుణ సదుపాయాలు, సబ్సిడీలు, మార్కెట్ అనుసంధానంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ వాణిజ్య పంటల సాగుతో పాటు చెర్రీ, మామిడి, పనస, కుంకుమ వంటి పంటలను గిరిజన రైతులు సాగు చేస్తున్నారు. 2024%-%25లో 10,818 ఎకరాల్లో వికల్ప పంటల సాగు సైతం ప్రోత్సహించగా, రూ.6 కోట్లతో ట్రైబల్ మల్టీపర్పస్ మార్కెటింగ్ సెంటర్లు ఏర్పాటవుతున్నాయి. గిరిజన కో%-%ఆపరేటివ్ కార్పొరేషన్ (జీసీసీ) ఉత్పత్తులను రాష్ట్రవ్యాప్తంగా విక్రయించే చర్యలతో గిరిజన రైతు కుటుంబాలకు రూ.50,000 నుంచి రూ.1,00,000 వరకు అదనపు ఆదాయం సాధించే దిశగా ప్రణాళికలు ఇప్పటికే సిద్ధమయ్యాయి. వాణిజ్య పంటల సాగుతో గిరిజన ప్రాంతాల ఆర్థిక, సామాజిక, పర్యావరణ స్థితిని గణనీయంగా మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ పంటల విస్తరణకు ప్రత్యేక ప్రణాళికలు, సబ్సిడీలు, మౌలిక వసతులు, మార్కెట్ అనుసంధానం, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాట్లకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నది.

## మూడు భాషల విధానం హిందీని రుద్దడం కాదు

మొదటిపేజీ తరువాయి – "నేను కూడా మూడు భాషలు నేర్చుకున్న విద్యార్థినే. ఇప్పుడు నా కొడుకు కూడా అదే చేస్తున్నాడు. ఈ రోజుల్లో పిల్లలు ఐదు భాషల వరకు నేర్చుకుంటున్నారు. వారికి నచ్చిన జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషలు నేర్చుకుంటే ఆయా దేశాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి" అని ఆయన వివరించారు. పిల్లలకు ఇష్టమైన భాషను నేర్చుకునే స్వేచ్ఛ ఇవ్వాలని, దానిపై రాజకీయాలు చేయడం సరికాదని హితవు పలికారు.ఇటీవల దిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో సమావేశమైన విషయాన్ని లోకేశ్ గుర్తుచేశారు. ఆ సమావేశంలో మాతృభాషకు ఇవ్వాల్సిన ప్రాధాన్యంపై చర్చ జరిగిందని తెలిపారు. "ఒక భారతీయుడిగా నాకు మాతృభాష విలువ తెలుసు, అదే సమయంలో హిందీ నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలూ తెలుసు" అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లోని పాఠశాలల్లో విద్యార్థుల ఆసక్తి మేరకు ఒడియా, తమిళం, కన్నడ మాధ్యమాల్లో బోధన చేపట్టేందుకు ఆదేశాలు ఇస్తున్నాం అని వెల్లడించారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటింగ్‌కు దూరంగా బీఆర్ఎస్



మొదటిపేజీ తరువాయి – దేశవ్యాప్తంగా ఆసక్తి రేపుతున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్‌కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది.ఈరోజు ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడిన బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు సురేశ్ రెడ్డి ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. పార్టీ అధినేత కేసీఆర్‌తో సుదీర్ఘంగా చర్చించిన తర్వాతే, అన్ని కోణాల్లో ఆలోచించి ఓటింగ్‌లో పాల్గొనకూడదని నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా యూరియా కొరత రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోందని, ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను పలుమార్లు కోరినా వారు విఫలమయ్యారని సురేశ్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వాల వైఫల్యానికి నిరసన తెలిపేందుకే ఈ మార్గాన్ని ఎంచుకున్నామని, బ్యాలెట్‌పై 'నోటా'కు అవకాశం లేనందున ఎన్నిక ప్రక్రియకు దూరంగా ఉంటున్నామని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తోందని కూడా ఆయన ఆరోపించారు.ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరఫున సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి బరిలో ఉన్నారు. ఇద్దరు అభ్యర్థుల పట్ల తమకు అపారమైన గౌరవం ఉందని, వారు తమ రంగాల్లో నిష్ణాతులని సురేశ్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా ఒక అభ్యర్థి తమ రాష్ట్రానికి చెందినవారే అయినప్పటికీ, రైతుల సమస్యలకే తమ పార్టీ మొదటి ప్రాధాన్యం ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు

మొదటిపేజీ తరువాయి - ప్రస్తుతం ఉన్న టీటీడీ ఈవో శ్యామలరావు జీఏడీ(పొలిటికల్) ప్రిన్సిపల్ సెక్రటరీగా నియామకం అయ్యారు. అలాగే గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా జి.అనంతరాము, రోడ్లు, భవనాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఎం.టి.కృష్ణబాబు నియమితులయ్యారు. రెవెన్యూ(ఎక్సైజ్) ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేశ్‌కుమార్ మీనా నియామకం అయ్యారు. ఈయనకు అదనంగా గనుల విభాగం బాధ్యతలు అప్పగించారు.అదేవిధంగా పర్యావరణ, అటవీ విభాగం కార్యదర్శిగా కాంతిలాల్ దండే, ఆరోగ్యశాఖ కార్యదర్శిగా సౌరభ్‌గౌర్ నియమితులయ్యారు. సౌరభ్‌గౌర్‌కు పౌరసరఫరాలశాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్‌కుమార్, మైనార్టీల సంక్షేమ కార్యదర్శిగా సిహెచ్.శ్రీధర్, కార్మికశాఖ కార్యదర్శిగా ఎంవీ.శేషగిరిబాబు, దేవాదాయశాఖ కార్యదర్శిగా ఎం.హరి జవహర్‌లాల్‌?ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కీలక నిర్ణయాలకు శ్రీకారం : సమూల మార్పులు ద్వారా పాలనలో వేగాన్ని పెంచాలని ఆలోచనతో సీఎం చంద్రబాబు గత 15 నెలల కాలంలో అధికారుల పనితీరుపై స్పష్టమైన సమాచారం, అవగాహనతో బదిలీ ప్రక్రియ చేపట్టారు. బాగా పనిచేసిన వారిని ప్రోత్సహిస్తూనే, ఆశించిన స్థాయిలో పనితీరు కనబర్చని వారిని మార్చేలా కీలక నిర్ణయాలకు శ్రీకారం చుట్టారు. సరైన స్థానంలో సరైన అధికారి అనే విధానంతో సుదీర్ఘ కసరత్తు చేపట్టారు. క్షేత్ర స్థాయి నుంచి పాలనలో వేగాన్ని పెంచేలా ప్రభుత్వ ప్రాధాన్యతల గుర్తించి పని చేసేలా నియామకాలు చేపట్టారు.

**మళ్లీ టీటీడీ ఈవోగా సింఘాల్ - ఎందుకంటే :** టీటీడీ ఈవో శ్యామలరావు బదిలీ అంటూ కొంతకాలంగా జరుగుతున్న చర్చకు తెరదించుతూ ఆయన స్థానంలో అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనూ టీటీడీ ఈవోగా సింఘాల్ బాధ్యతలు నిర్వర్తించారు. గతంలో టైమ్‌స్లాట్ దర్శన, టోకెన్ల విధానం ప్రవేశపెట్టారు. శ్రీవాణి ట్రస్ట్ రూపకల్పన చేసి అమలు చేయడం ద్వారా టీటీడీ ఖజానాకు నెలకు 450 కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చారు. పింక్ డైమండ్‌పై వైఎస్సార్సీపీ విమర్శలను ఆధారాలతో సహా సమర్థంగా తిప్పికొట్టారు. టీటీడీలో అన్యమత ఉద్యోగుల గుర్తింపునకు సర్వే చేపట్టారు. ప్రస్తుతం టీటీడీ ఈవోగా ఉన్న శ్యామలరావును జీఏడీ విభాగం రాజకీయ ముఖ్య కార్యదర్శిగా నియమించారు.అధికారుల్లో ఉత్కంఠ : ఇంకా జరగబోయే బదిలీలపై ప్రభుత్వ శాఖల్లోని అన్ని స్థాయిల్లో చర్చ జరుగుతోంది. తమ తమ శాఖల్లో మార్పులు చేర్పులు పై మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికారులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

**బదిలీలు ఇలా..**

గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా జి.అనంతరాము
టీటీడీ ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్ నియామకం
రోడ్లు, భవనాలు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఎం.టి.కృష్ణబాబు
జీఏడీ(పొలిటికల్) ప్రిన్సిపల్ సెక్రటరీగా జె.శ్యామలరావు నియామకం
రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేశ్‌కుమార్ మీనా, అదనంగా గనుల విభాగం బాధ్యతలు అప్పగింత
పర్యావరణ, అటవీ విభాగం కార్యదర్శిగా కాంతిలాల్ దండే
ఆరోగ్యశాఖ కార్యదర్శిగా సౌరభ్‌గౌర్ , పౌరసరఫరాలశాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగింత
ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్‌కుమార్
మైనార్టీల సంక్షేమ కార్యదర్శిగా సి.హెచ్.శ్రీధర్
కార్మికశాఖ కార్యదర్శిగా ఎం.వి.శేషగిరిబాబు
దేవాదాయశాఖ ఎక్స్‌అఫిషియో కార్యదర్శిగా ఎం.హరి జవహర్‌లాల్

# ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు పండుగ కానుక ముందే వచ్చేసింది.ఉద్యోగులకు చెల్లించాల్సిన కరువు భత్యం బకాయిలను ప్రభుత్వం విడుదల చేసింది. అయితే మొత్తం కాకుండా తొలి విడత మాత్రమే విడుదల చేసింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నో హామీలు.. వరాలు ప్రకటించిన చంద్రబాబు నాయుడు తాజాగా వాటిని నెరవేర్చే పనిలో ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలోనే కరువు భత్యానికి సంబంధించిన బకాయిలను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. డీఏ బకాయిలు విడుదల చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు అందించింది. అయితే మొదటి విడత బకాయిలు మాత్రమే విడుదల చేయడం గమనార్హం. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.సీపీఎస్ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం తీపికబురు అందించింది. మొదటి విడత డీఏ బకాయిలు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. డీఏ బకాయిలు విడుదలపై ఏపీ సచివాలయ సీపీఎస్ ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. సీపీఎస్ ఉద్యోగుల డీఏ ఎరియర్స్ ఏపీ సెక్రటేరియట్ సీపీఎస్ ఉద్యోగులందరికీ 90 శాతం బకాయిలు నగదుగా చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సమాచారం. చెల్లించాల్సిన బకాయిలు సుమారు ఆరు విడతలుగా చెల్లించాలని ప్రభుత్వం చూస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఒక్కో ఉద్యోగికి రూ.40 వేల నుంచి రూ.70 వేల వరకు సోమవారం బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం జమ చేసింది. మిగిలిన వాటికి 6 విడతల్లో ఒక్కో ఉద్యోగికి రూ.2 నుంచి రూ.4 లక్షల వరకూ బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే ఈ ప్రక్రియ మరికొంత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం దసరా, దీపావళి పండుగలు వస్తుండడంతో ప్రభుత్వం ఈ మేరకు కొన్ని బకాయిలు చెల్లించింది. కొద్ది మొత్తంలో బకాయిలు చెల్లించడంతో ప్రభుత్వ ఉద్యోగుల కొంత ఉపశమనంతో ఉన్నారు.చెల్లించాల్సిన బకాయిలు కొండంత ఉండగా.. చెల్లించింది గోరంత అని అసంతృప్తిలో ఉన్నారు. ఇప్పటికే వేతన సవరణ సంఘం, జీతాల పెంపు, భారీ ఎత్తున డీఏలు పెండింగ్‌లో ఉండడంతో ప్రభుత్వ ఉద్యోగులు సీఎం చంద్రబాబుపై ఆగ్రహంతో ఉన్నారు. వారి ఆగ్రహాన్ని చల్లార్చేందుకు ప్రభుత్వం ఈ బకాయిలు విడుదల చేసినట్లు తెలుస్తోంది. దసరా, దీపావళి పండుగ వరకు మొత్తం బకాయిలు చెల్లించాలని ప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.స్థానికం నుంచి అంతర్జాతీయం వరకు.. క్రీడలు, వినోదం, రాజకీయాలు, విద్య, ఉద్యోగాలు, హెల్త్, లైఫ్‌స్టైల్ అన్నిరకాల వార్తలను తెలుగులో పొందడం కోసం ఇప్పుడే తెలుగు న్యూస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి.

# 'రాజకీయ అంశాల్లో జోక్యం చేసుకోబోం'

మొదటిపేజీ తరువాయి – ఈ ఉత్తర్వులను కాసం వెంకటేశ్వర్లు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. తాజాగా వాదనలు విన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని, కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వెల్లడించింది.అసలేం జరిగింది : గత సంవత్సరం లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి బీజేపీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రసంగంపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. బీజేపీకి పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది.వీడియో, ఆడియో క్లిప్పింగ్‌లను కోర్టు సమర్పణ : బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల టైంలో చెప్పారని కాసం కాసం వెంకటేశ్వర్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం వీడియో, ఆడియో క్లిప్పింగ్‌లను సైతం వెంకటేశ్వర్లు కాసం కోర్టుకు సమర్పించారు.ఈ తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్ట వద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని సీఎం కోరారు.రాజకీయ పరమైన అంశాల్లో జోక్యం చేసుకోం : రేవంత్ రెడ్డి పిటిషన్‌పై విచారణ జరిగిన హైకోర్టు బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావాను కొట్టివేసింది. హైకోర్టు ఉత్తర్వు లను బీజేపీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిష న్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయ పరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని సుప్రీంకోర్టు తెలిపింది. రాజ కీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని, కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వెల్లడించింది.

# జీ20 దేశాల్లో భారత్‌దే రికార్డ్

మొదటిపేజీ తరువాయి – విడుదల చేసిన 'ది ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్ట్ 2025' ప్రకారం భారతదేశంలో నిరుద్యోగ రేటు కేవలం 2 శాతంగా నమోదైందని ఆయన స్పష్టం చేశారు.సోమవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాండవీయ ప్రసంగించారు. దేశ ఆర్థిక వృద్ధికి అనుగుణంగా అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరిగాయని, ప్రభుత్వ పథకాలు ఇందుకు ఎంతగానో దోహదపడ్డాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ కెరీర్ సర్వీస్ (ఎన్సీఎస్) పోర్టల్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు 'మెంటర్ టుగెదర్', 'క్విక్కర్' సంస్థలతో కార్మిక మంత్రిత్వ శాఖ అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకుంది.ప్రస్తుతం ఎన్సీఎస్ పోర్టల్‌లో దాదాపు 52 లక్షల కంపెనీలు, 5.79 కోట్ల మంది ఉద్యోగార్థులు రిజిస్టర్ చేసుకున్నారని మంత్రి వివరించారు. ఈ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 7.22 కోట్ల ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చామని, ప్రస్తుతం 44 లక్షలకు పైగా ఉద్యోగాలు యాక్టివ్‌గా ఉన్నాయని ఆయన తెలిపారు. ఉద్యోగ సమాచారం అందించడమే కాకుండా ఉపాధికి సంబంధించిన అన్ని సేవలకు దీనిని ఒకే వేదికగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు పెద్దపీట వేసిందని మాండవీయ గుర్తుచేశారు. యువతలో నైపుణ్యం, ఉపాధి కోసం రూ. 2 లక్షల కోట్ల బడ్జెట్‌తో ఐదు ప్రధాన పథకాలను ప్రకటించిందని తెలిపారు. ఇందులో భాగంగా, రూ. 99,446 కోట్ల కేటాయింపులతో ప్రారంభించిన 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' (పీఎం-వీబీఆర్‌వై) ద్వారా రాబోయే రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాలు సృష్టించడం లక్ష్యమని పేర్కొన్నారు. వీరిలో 1.92 కోట్ల మంది తొలిసారిగా ఉద్యోగాల్లో చేరే యువత ఉంటారని అన్నారు.కొత్తగా కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా ఉద్యోగార్థులకు మరిన్ని ప్రయో జనాలు చేకూరతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. 'మెంటర్ టుగెదర్' భాగస్వామ్యంతో మొదటి ఏడాదిలోనే 2 లక్షల మంది యువతకు వ్యక్తిగత కెరీర్ మార్గదర్శకత్వం అందించనున్నారు. ఇక 'క్విక్కర్' ఒప్పందం ద్వారా దేశవ్యాప్తంగా 1,200 నగరాల నుంచి రోజూ 1,200కు పైగా ఉద్యోగ ప్రకటనలను ఎన్సీఎస్ పోర్ట ల్‌లో అందుబాటులో ఉంచనున్నారు.ఇది గ్రామీణ,వెనుకబడిన ప్రాంతాల యువతకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

# నేపాల్‌లో రణరంగం

మొదటిపేజీ తరువాయి – సోషల్ మీడియా వేదికలపై ప్రభుత్వం విధించిన నిషేధం నేపాల్‌ను రణరంగంగా మార్చింది. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ యువత చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. రాజధాని ఖాట్మండులో సోమవారం జరిగిన నిరసనల సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో 42 మందికి పైగా గాయపడటంతో దేశవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ సహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను నిషేధిస్తున్నట్లు నేపాల్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా 'హమి నేపాల్' అనే సంస్థ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు సోమవారం ఉదయం ఖాట్మండులోని మైతిఘర్ వద్ద సమావేశమయ్యారు. "సోషల్ మీడియాను కాదు, అవినీతిని మూసేయండి," "మా భావప్రకటనా స్వేచ్ఛను హరించవద్దు" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జాతీయ జెండాలు చేతబూని, జాతీయ గీతం ఆలపిస్తూ పార్లమెంట్ భవనం వైపు భారీ ర్యాలీగా కదిలారు.ఆందోళనకారులు పార్లమెంట్ భవనాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బారికేడ్లను దాటుకుని లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించిన నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు మొదట టియర్ గ్యాస్, వాటర్ కానన్లను ప్రయోగించారు. అయినప్పటికీ ఆందోళనకారులు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనతో న్యూ బానేశ్వర్ ప్రాంతం దద్దరిల్లింది. కాల్పుల్లో గాయపడిన వారిని సమీపంలోని సివిల్, ఎవరెస్ట్ ఆసుపత్రులకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 9 మంది మరణించినట్లు సివిల్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోహన్ చంద్ర రేగ్మి ధ్రువీకరించారు.సోషల్ మీడియా నిషేధం తమ ఆగ్రహానికి తక్షణ కారణమే అయినప్పటికీ, దేశంలో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యవస్థాగత అవినీతే తమ ప్రధాన ఆందోళనకు కారణమని నిరసనకారులు స్పష్టం చేశారు. "ఈ నిషేధం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. గత తరాలు అన్నీ సహించాయి, కానీ మా తరంతో ఇది ఆగాలి" అని ఇక్షమా తుమ్రోక్ అనే విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేశారు.అల్లర్ల నేపథ్యంలో ఖాట్మండు జిల్లా యంత్రాంగం నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించింది. రాష్ట్రపతి, ప్రధాని నివాసాలు, సింఘ దర్బార్ పరిసరాల్లో మధ్యాహ్నం 12:30 నుంచి రాత్రి 10 గంటల వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుందని అధికారులు ప్రకటించారు. ఖాట్మండులో మొదలైన ఈ నిరసనలు క్రమంగా దేశంలోని ఇతర ప్రధాన నగరాలకు కూడా వ్యాపిస్తున్నాయి.

# ఆధార్‌ను ఐడీ ప్రూఫ్‌గా ఆమోదించాల్సిందే

మొదటిపేజీ తరువాయి – బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో ఓటర్ల గుర్తింపును నిర్ధరించడానికి ఆధార్‌ను 12వ నిర్దేశిత పత్రంగా చేర్చాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఆధార్ వాస్తవికతను పరిశీలించిన తర్వాతనే ఓటరు నిర్ధరణకు వినియోగించాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఆధార్ ద్వారా నిజమైన పౌరులను మాత్రమే ఓటు వేయడానికి అనుమతించాలని పేర్కొంది. నకిలీ పత్రాల ఆధారంగా నిజమైన పౌరులని చెప్పుకునే వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని సంబంధిత అధికారులను ధర్మాసనం ఆదేశించింది. ఓటర్ల ధ్రువీకరణకు ఆధార్‌ను అధికారులు ఎందుకు స్వీకరించట్లేదని గతంలో ఇచ్చిన షోకాజ్ నోటీసులపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ధర్మాసం ఆదేశించింది. బిహార్‌లో ఓటరు నిర్ధారణ కోసం ప్రస్తుతం 11 పత్రాలను పౌరులు సమర్పిస్తున్నారు. ఆధార్‌ను 12వ నిర్దేశిత పత్రంగా చేర్చాలని ఎన్నికల కమిషన్?కు సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది.అయితే ఆధార్ పౌరసత్వానికి మాత్రం ధ్రువీకరణ కాదని సుప్రీంకోర్టు పేర్కొంది. అక్రమ వలసదారుల సమస్య దృష్ట్యా, అవసరమైన వేళ ఎన్నికల కమిషన్ సదరు ఆధార్ సరైనదేనా అనేది తనిఖీ చేయవచ్చని వెల్లడించింది.రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్?జేడీ), ఏఐఎంఐఎం (ఏఐఎంఐఎం) ఇతర పార్టీలు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీల ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషన్ల వాదనలు విన్న తరువాత మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జాబితాలో చేర్చడానికి లేదా తొలగించడానికి ఆధార్ కార్డును కూడా కమిషన్ ప్రకటించిన ధ్రువీకరణ పత్రాల జాబితాలో 12వ పత్రంగా పరిగణించాలని పేర్కొంది. ఇది 1950 నాటికి ప్రజా ప్రాతినిధ్య చట్టానికి అనుగుణంగా తీసుకొన్న నిర్ణయమని స్పష్టం చేసింది. ఇప్పటికే ఈ జాబితాలో పాస్‌పోర్టు, బర్త్ సర్టిఫికెట్ వంటి 11 పత్రాలను ఐడీ ప్రూఫ్‌లుగా ఎలక్షన్ కమిషన్? స్వీకరిస్తోంది. కనుక తమ ఆదేశాలు ప్రజలకు తెలిసేలా ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్‌లో ఆధార్? ధ్రువీకరణ పత్రం ఆమోదయోగ్యమే అని తెలుపుతూ ఓ నోటీసులు ప్రదర్శించాలని సుప్రీంకోర్టు సూచించింది.అంతకు ముందు ఎలక్షన్ కమిషన్ తరఫున రాకేష్ ద్వివేది తన వాదనలు వినిపిస్తూ ఈసీ ఆధార్‌ను ప్రూఫ్‌గా స్వీకరించడానికి అంగీకరించినా, పిటిషనర్లు దానిని 12వ గుర్తింపు పత్రంగా చేర్చమని కోరడం దేనికని ప్రశ్నించారు. పౌరసత్వ ధ్రువీకరణ విషయంలో పాస్‌పోర్టుకు ఉన్న విలువ ఆధార్‌కు లేదని ఆయన చెప్పారు. అలాంటప్పుడు దానిని ఆ జాబితాలో ఎలా చేరుస్తామని అన్నారు.బిహార్‌లో ఇటీవల ఓటరు జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టిన ఎన్నికల సంఘం, ఇప్పుడు దేశవ్యాప్తంగా చేపట్టాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రతినిధులతో దేశవ్యాప్త అమలుకు సంబంధించిన సంసిద్ధతపై చర్చించనుంది. ఈ మేరకు ఎన్నికల అధికారులు శనివారం తెలిపారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులు వచ్చే వారం రాష్ట్ర ప్రతినిధులతో చర్చించనున్నట్లు చెప్పారు.పోల్ అథారిటీ బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేసిందని అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 10న జరగనున్న సమావేశం ప్రాముఖ్యాన్ని సంతరించుకుందని అధికారులు తెలిపారు. ఫిబ్రవరిలో జ్ఞానేశ్ కుమార్ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది మూడల సమావేశం. బిహార్ తర్వాత, దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం స్పెషల్ రివిజన్ నిర్వహించనుందని పేర్కొన్నారు.

# మూసీ ప్రక్షాళన ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమవుతుంది

మొదటిపేజీ తరువాయి – వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగర దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకాన్ని తీసుకువచ్చామని తెలిపారు.వరద నియంత్రణ కోసమే ఉస్మాన్ సాగర్, హిమయత్ సాగర్ జంట జలాశయాలను నిర్మించారని ఆయన గుర్తుచేశారు. తాగునీటి సమస్యల పరిష్కా రం కోసం పీజేఆర్ ఎన్నో పోరాటాలు చేశారని ఆయన స్మరించుకున్నారు. రూ. 7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. సమస్యలు ఎదురైనా సమన్వయంతో ముందుకు వెళుతున్నామని అన్నా రు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోందని ఆయన పేర్కొన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఈ పథకాన్ని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్లి అక్కడి ముఖ్యమంత్రిని కలుస్తానని తెలిపారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 09 - 09 - 2025

# కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా

**మీడియా సమావేశంలో చల్మెడ ఘాటు వ్యాఖ్యలు**

**యూరియా కొరత ఆందోళనలు మొదలైందే**

**ఎమ్మెల్యే సొంత గ్రామంలో**

**శివరాత్రి కన్న ముందే శివాలయాన్ని తరలిస్తే ఊరుకోం.....!**

**కాళేశ్వరంపై అవగాహన లేకుండా మాట్లాడడం హాస్యాస్పదం**



**వేములవాడ,సెప్టెంబర్ 08 (తెలంగాణ సేన) :** వేములవాడ నియోజకవర్గంలో మొదటగా యూరియా కొరత మొదలైందే స్థానిక ఎమ్మెల్యే సొంత గ్రామంలో నెలకొందని దీనిపై ఆందోళనలు చేసిన రైతులను మభ్యపెట్టి మళ్లీ యూరియా కొరత లేదని వారితోనే కల్లిబొల్లి మాటలు చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టీ నేతలకే దక్కిందని వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు విమర్శించారు.యూరియా లేకుండా రైతులు పండించిన పంటలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆందోళనలు చేస్తే రైతులపై అనవసరపు కేసులను పెట్టి ఇరికిస్తున్నారని దుయ్యాబట్టారు.కాళేశ్వరం ప్రాజెక్టు పై అవగాహన లేకుండా మాట్లాడడం హాస్యాస్పదమని కాళేశ్వరం అంటే మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు మాత్రమే అనుకుంటున్నారని,కాళేశ్వరం ప్రాజెక్ట్ పై తమ నేతకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి జలాభిషేకాలు చేస్తే ఓర్వలేకపోతున్నారని అన్నారు. టీవీ షోలో అవగాహన లేకుండా మాట్లాడడం, ఫోజులకే పరిమితం అవుతుందని చల్మెడ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కంచు మ్రోగినట్లు కనకంబు మ్రోగున అంటూ వ్యాంగ్యస్త్రాలు సిద్ధించారు. అంతేకాకుండా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న శివాలయాన్ని శివరాత్రి కన్నా ముందే తరలిస్తే ఊరుకోమని శివరాత్రి తరువాత భక్తులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు చేసుకోవాలని ఆయన సూచించారు. రాజన్న ఆలయ అభివృద్ధి పేరిట ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారని సరైన పరిహారం అందకుండా చేసి వారిని తీవ్రంగా నష్టపరిచారని గుర్తు చేశారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను వెంటనే తీర్చాలని రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలాసా నరేందర్, ఏనుగు మనోహర్ రెడ్డి, తీగల రవీందర్ గౌడ్, రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, గోస్కుల రవి, గోలి మహేష్, శ్రీనివాస్ రెడ్డి, అంజి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అమలులో రాజకీయ లాభ నష్టాలకై ఆలస్యం చేయొద్దు

**పొలాస నరేందర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడి హెచ్చరిక**



**వేములవాడ,సెప్టెంబర్ 08 (తెలంగాణ సేన) :** రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ల అమలుపై రాజకీయ లాభ%-%నష్టాల దృష్టితో వ్యవహరిస్తూ, బిల్లుల అమల్లో నిర్లక్ష్యం చేయడంపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ తీవ్రంగా విమర్శించారు. రిజర్వేషన్ల అమలులో కాలయాపన, ఎన్నికల సాగదీత, బీసీలకు పూటకో మాట అంటూ మోసం చేసే ప్రయత్నాలు ఎవరు చేసినా బీసీలు క్షమించబోరని నరేందర్ హెచ్చరించారు. పార్టీపర రిజర్వేషన్లతో బీసీలకు తీవ్రమైన నష్టం కలుగుతుందని, బిల్లులు ఆమోదం పొందకుంటే తమిళనాడు తరహాలో ఎన్నికలు ఆలస్యం అయినా సరే, బీసీ రిజర్వేషన్లు సాధించాలన్నారు. కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లులు, ప్రత్యేక బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటుపై నేతలు శ్రద్ధ చూపడం లేదని, రాష్ట్ర స్థాయిలో కూడా బీసీ సబ్ ప్లాన్ అమలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల చెల్లింపు, మంత్రి వర్గం మరియు నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు వాటా కల్పనపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. "బీసీ హక్కుల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా, ఒకే వేదికపై, ఒకే గొంతుకతో ఉద్యమం చేపట్టాలి. ఈ ఉద్యమానికి సకలజనులు, కళాకారులు, రచయితలు, కవులు, మేధావులు, సామాజికవేత్తలు సంఘీభావం వ్యక్తం చేయాలి" అని నరేందర్ పిలుపునిచ్చారు.

# ఉద్యమకారుల సమస్య పరిష్కరించాలి

**ఈనెల 12 న టీయు జెఏసి మహాధర్నా**





**సిద్దిపేట, తెలంగాణ సేన :** తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలంటూ ఈ నెల 12న టి యు జేఏసీ ధర్నా ను జయప్రదం చేయాలని లితెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మహాధర్నా కరపత్రాన్ని సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో టియు జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి డోలక్ యాదగిరి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, టి పి ఎఫ్ రాష్ట్ర నాయకులు సత్తయ్య, పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ లు పాల్గొని మాట్లాడారు.ఆంధ్ర పీడితను తొలగించుకొని తెలంగాణను తెచ్చుకున్న ఉద్యమకారులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, పెన్షన్లు, గుర్తింపు కార్డులు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా, మంత్రులుగాని,ఎమ్మెల్యేలు గాని ఉద్యమకారులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ స్వరాష్ట్రం కొరకు,స్వపరిపాలన కోసం ఆత్మాభిమానం తో చేసిన ఉద్యమకారుల పోరాటాలను గుర్తుపెట్టుకోలేదని తెలిపారు. తెలంగాణ ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులు గుర్తించాలని డిమాండ్ చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 12వ 2025 తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే (టి యు జేఏసీ) మహా ధర్నాను ఏర్పాటు చేస్తున్నామని ఈ ధర్నాకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు, విద్యార్థి సంఘాలు తెలంగాణ కొరకు పోరాడిన ప్రతి ఒక్కరు పాల్గొనికి నైతిక మద్దతునిస్తూ.. మహాధర్నా కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. మహాధర్నా తర్వాత తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో డి టి ఎఫ్ నాయకులు నర్సింహులు, రాష్ట్ర నాయకులు కే రాజేంద్ర ప్రసాద్, టి యు జేఏసీ ఉపాధ్యక్షులు కొల్లూరు మైసయ్య, గిరిపల్లి మల్లేశం, ఎర్ర సూర్యం, చంద్రకళ, రేణుక, నందిని, మోత్కూరు మల్లేశం, గందమల్ల యాదగిరి, పిట్ల దాసు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన సంఘ స్వామి యాదవ్





**వేములవాడ,సెప్టెంబర్ 08 (తెలంగాణ సేన) :** ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితానికి మార్గదర్శకులని వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లగందుల శ్రీనివాస్ అన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు బోధించే పాఠాలతో పాటు వారు చెప్పే మంచి విషయాలను విని, విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, మన పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మన ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మొదటి వార్డు తాజా మాజీ కౌన్సిలర్ సంఘ హనుమవ్వ కుమారుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంఘ స్వామి పాల్గొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గ్రామ యువకులు, నాయకులు హన్మాజీపేట గ్రామంకు చెందిన చిలుక ప్రభాకర్ పాల్గొని ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థంభంపల్లి తిరుపతి, శ్రీనివాస్, అంజయ్య, లింగంపల్లి కిరణ్, డాక్టర్ బాబు, మహేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ ఎక్స్లెన్సీ అవార్డు పోస్టర్ ఆవిష్కరణ

**నోముల ప్రకాష్ కు ప్రత్యేక ఆహ్వానం**




**సికింద్రాబాద్ తెలంగాణ సేన :** సికింద్రాబాద్ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఫౌండర్ చైర్మన్ నోముల ప్రకాష్ చేతుల మీదుగా గ్రేటర్ హైదరాబాద్ ఎక్స్లెన్సీ అవార్డు (సెప్టెంబర్ 19న జరగబోయే) పోస్టర్ విడుదల చేశారు. ఎఫ్ టీ పి సి ఇండియా తెలంగాణ మీడియా చైర్మన్ కిరణ్ బేజాడీ, తెలంగాణ వీడియో డైరెక్టర్ మున్నూరు చందు పోస్టర్ రిలీజ్ అనంతరం నోముల ప్రకాష్‌కు ప్రత్యేక ఆహ్వానం అందజేశారు.ఈ నెల జరగబోయే ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అవార్డు కార్యక్రమంలో సినీ, రాజకీయ ప్రముఖుల చేతుల మీదుగా వివిధ సేవా రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు అందజేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

# జెసిబి ఓనర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో కొత్తగూడ,గంగారం మండలాల్లో ఉన్న జెసిబి యజమానుల సమావేశంలో నిర్వపి ాంచడం జరిగింది.. ఈ సమావేశంలో నూతన ంగా ఉమ్మడి మండలాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. అధ్యక్షులుగా కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎస్ .కె.యాకూబ్ పాషా ను, ప్రధాన కార్యదర్శిగా పెద్దల్లాపురం గ్రామానికి చెందిన కోనూరు అశోక్ ను, కోశాధికారిగా ఓటాయి గ్రామానికి చెందిన రామును, ఉపాధ్యక్షులుగా గుంజేడు గ్రామానికి చెందిన రమేష్ ను, సహాయ కార్యదర్శిగా కొత్తపల్లి గ్రామానికి చెందిన రవి ను, కార్యవర్గ సభ్యులుగా కే మహేందర్, శంకర్, శ్రీ రాములను ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికకు సహకరించిన జెసిబి అసోసియేన్ సోదరులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# కొత్తగూడ గ్రామ పంచాయతీకి సబ్ సెంటర్ ఇచ్చిన మంత్రి సీతక్క ధన్యవాదములు



**కొత్తగూడ తెలంగాణ సేన :** కొత్తగూడ గ్రామపంచాయతీ ప్రజల మరియు రైతుల కోసం యూరియా దూర భారాన్ని తగ్గించిలని భావించి కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిదిలో %ూాజూ% సబ్ సెంటర్ ఇచ్చి ప్రజలను మరియు రైతులకు ఇబ్బందులు లేకుండా అందుబాటులోకి యూరియా వచ్చే విదంగా సహకారించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కకి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల వజ్జ సారయ్యకి సబ్ సెంటర్ తీసుకు రావడం కోసం అహర్నిశలు కృషి చేసిన పోలీస్ శాఖ ఉన్నతధికారులు వ్యవసాయ శాఖ అధికారులకు ప్రత్యేక ధన్యవాదములు మరియు మండల నాయకులకు నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో నర్సంపేటలో బకాయిలు చెల్లించాలని బిక్షాటన







**నర్సంపేట తెలంగాణ సేన :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల చేయాలని భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కన్వీనర్ బానోతు శ్రవణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థు లకు రావలసినటువంటి స్కాలర్షిప్ విడుదల చేయక పోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారనీ, పేద మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ బకాయిలు విడుదల చేయకపో వడంతో వారు చదువులకు దూరమవుతున్నారనీ అన్నారు, పైతరగ తులకు వెళ్లాలంటే వారికి యొక్క సర్టిఫికెట్ కళాశాల యజమాన్యాలు ఇవ్వకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారనీ మాట్లాడారు, విద్యార్థులు ఇబ్బందులు పడతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం విద్యార్థులను పట్టించుకోకుండా విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు పోతుంది, ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏబీవీపీ నేడు ఒకటే హెచ్చరిస్తుంది వెంటనే విద్య రంగ సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఏబీవీపీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలియజేస్తుంది అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సంతోష్, సిద్దు, గణేష్, అభిలాష్, ప్రవీణ్, నాగరాజు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ వేడుకలు

**ప్రజారోగ్య రక్షణకు వెంటనే వైద్య సిబ్బంది నియామకం అవసరం - డా. బాలసాని శ్రీనివాస్ గౌడ్**

**ఫిజియోథెరపీ దినోత్సవంలో వైద్యుల కొరతపై ప్రభుత్వానికి విజ్ఞప్తి**




**వేములవాడ,సెప్టెంబర్ 08 (తెలంగాణ సేన) :** వేములవాడ పట్టణంలో ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్స్ ట్యాప్ రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డా. బాలసాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఫిజియోథెరపీ వైద్య సేవలు అందిస్తున్న వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యుత్తమ స్థాయిలో వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తున్నా రాష్ట్ర వ్యాప్తంగా మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న అనేక ఆసుపత్రుల్లో వైద్యుల కొరత వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం వెంటనే వైద్య సిబ్బందిని నియమించాలంటూ విజ్ఞప్తి చేశారు. ప్రజలు కూడా ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండి వైద్య సేవలపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డా. రాజాదిత్య, డా. రామకృష్ణ, జనరల్ సెక్రటరీ డా. రాజేష్, జాయింట్ సెక్రటరీ డా. మయూరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. మహతి, ట్రెజరర్ డా. వేణు, జాయింట్ ట్రెజరర్ డా. రజిత, డా. చిరంజీవి పాల్గొన్నారు.

# ఏఎస్పీ శేషాద్రిని రెడ్డిని కలిసిన రాజన్న ఆలయ ఈ.ఓ రమాదేవి



**వేములవాడ,సెప్టెంబర్ 08 (తెలంగాణ సేన) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) రమాదేవి, వేములవాడ అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ) శేషాద్రి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, ఈవో రమాదేవి ఏఎస్పీకి స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.ఈ భేటీలో ఆలయ అభివృద్ధి పనుల గురించి, ముఖ్యంగా ఆలయ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడానికి దేవస్థానం మరియు పోలీస్ విభాగాల మధ్య సమన్వయం ఎలా ఉండాలనే విషయంపై ఇద్దరూ చర్చించారు. భక్తులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు, శాంతిభద్రతల విషయంలో ఇరు విభాగాలు కలిసి పని చేయాలని నిర్ణయించారు.

# తంగళ్ళపల్లి కేజీబీవీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సీఈసీ విద్యార్థులకు పాఠాల బోధన, తరగతి గదులు, కిచెన్ లో పరిశీలన**



**ఆవరణ అంతా శుభ్రం చేయించాలని ఆదేశాలు**

**తంగళ్ళపల్లి, సెప్టెంబర్ 8 (తెలంగాణ సేన) :** తంగళ్ళపల్లి మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, బోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆర్ఓ ప్లాంట్ వినియోగంలో ఉందా? లేదా అని ఆరా తీశారు.అన్ని తరగతి గదుల్లో బోధన కొనసాగుతుండగా, పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. సీఈసీ విద్యార్థులకు ఎకనామిక్స్ పాఠాలు బోధించి, పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యాలయం ఆవరణలో గడ్డి, ఇతర వ్యర్థాలు వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు.





తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 09 - 09 - 2025

# మనసు.. కవిత్వం



కట్టుబాట్లను వదిలేసినప్పుడు సంతోషంగా ఉన్నా, తర్వాత సమాజం నుంచి వచ్చే విమర్శల వల్ల దుఃఖమూ కలుగుతుంది. మనసు ఒక్కోసారి ఆకాశంలో విహరిస్తున్నట్టుగా, ఒక్కోసారి దుఃఖపడుతూ, ఒక్కోసారి నిస్తేజంగానూ, నిరుత్సాహంగానూ ఉంటుంది. మన మనసు ఎలా ఉంటే, ఆ భావం ముఖంలో ప్రతిఫలిస్తూ ఉంటుంది. ఒక మనిషి చెడ్డవాడా, మంచివాడా అనే నిర్ణయం మనసును బట్టే ఉంటుంది. అందుకే, ఎందరో వాగ్గేయకారులు, గేయ రచయితలు ఎంతో అనుభవంతో, మనసును సంబోధిస్తూ రచనలు చేశారు. భారతీయ సంగీతంలో, వివిధ సాహిత్య రీతుల్లో మనసును సంబోధిస్తూ అనేక రచనలు చోటుచేసుకున్నాయి. మనసుకు ఒక రూపం అంటూ లేదు. కానీ, మన ఇంద్రియాలకు మాత్రం అధికారి మనస్సే. మనం ఏ పనిచేసినా, అది మనసుతో ముడిపడి ఉంటుంది. మనిషి పురోగతికి, తిరోగతికీ మనసే కారణం. అందుకే అది స్వేచ్ఛగా తిరగాలని, కట్టుబాట్లను వదిలేయాలని చూస్తుంది. మనసు, దాని స్వరూప స్వభావాలు, జీవితంలో ఎదురయ్యే వివిధ సందర్భాల్లో మనసు తీరుతెన్నులు ఎలా ఉంటాయో అనుభవపూర్వక రచనల సాహిత్యాలను పరిశీలించి తెలుసుకుం దాం. భారతీయ సంగీతంలో మనసును సంబోధిస్తూ వెలువడిన వివిధ రీతులైన శాస్త్రీయ, భక్తి, లలిత, జానపద, చలనచిత్ర సంగీతాలు ఎలా ఉన్నాయో, ఆయా రచనల భావం, ఆ రచనల్లో గల సాహిత్య విలువలను ఒకసారి సింహావలోకనం చేద్దాం.

### మొదటగా శాస్త్రీయ సంగీతం...

సామవేద జనితమైన శాస్త్రీయ సంగీతం హిందుస్తా నీ, కర్ణాటక సంగీత బాణీలుగా ఉన్నది. వీటిలో కర్ణాటక సంగీతం, మన దక్షిణ భారతానికి చెందిన ది. ఈ సంగీత రీతిలో మనసు మీద రచనలు ఎక్కువగా తెలుగులో తర్వాత సంస్కృతం, హిందీ, తమి ళం, కన్నడం వంటి ప్రాంతీయ భాషల్లో వచ్చాయి. 18వ శతాబ్దానికి చెందిన వాగ్గేయకారులైన త్యాగ య్య, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు కర్ణాటక సం గీతానికి త్రిమూర్తులు. వీరికృతులు, కీర్తనలు, రచనలు, నేటి శాస్త్రీయ సంగీతం అనేంతగా సంగీత ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి. ఈ ముగ్గురిలో త్యాగరాజ స్వామి రచనలు అప్పటి సామాజిక పరిస్థితులకు దగ్గరగా ఉం డటం వల్ల విశేష ఆదరణ పొందాయి. త్యాగరాజు రామభక్తుడు. ఉంఛవృత్తి చేస్తూ జీవనం గడిపేవాడు. ఐహిక సుఖములను వదిలి రాముని పరబ్రహ్మగా భావించి నాదోపాసన ద్వారా తరించాడు. ఆయన కృతులలో మనసును సంబోధిస్తూ, మనసుకు వివిధ విషయాల గురించి బోధిస్తూ సాగే రచనలుఎక్కువగా ఉన్నాయి. 'మనసా ఎటులోర్తునే, నా మనవిని చేకొనవే/ దినకరకుల భూషణుని' అంటూ మనసును చెడు స్నేహాలు చేయకుండా, తరింపజేసే మార్గం తెలుపమంటూ వేడుకుంటున్నట్టుగా సాగుతుందీ పాట. 'అలాగే, ఉండేది రాముడొకడు/ ఊరక చెడిపోకే మనసా/ ధర్మాత్ముడు, సర్వసముడు క్షేమకరుడు త్యాగరాజ చిత్తహితుడు/ జగము నిండి' అనే ఈ కీర్తనలో సగుణ రూపుడైన రాముడికి, నిర్గుణమైన పరబ్రహ్మ తత్వాన్ని ఆపాదించి మనసుకు బోధించడం కనపడుతుంది. ఈ కీర్తన 28వ మేళకర్త హరి కాంభోజి రాగంలో ఉన్నది. ఈ రచనలు శాస్త్రీయ సంగీతంలో మచ్చు తునకలు.

### భక్తి సంగీతంలో..

మన భారతీయ జీవనశైలిలో దేవునిపై భక్తి చాలా ఉంటుంది. అయితే, మనిషి ఏ మార్గంలో నడవాలన్నా దానికి మనసు సహకరించాల్సిందే. చిన్నప్పటి నుంచి రామభక్తుడైన త్యాగయ్య 'మనసు స్వాధీనమైన/ ఆ ఘనునికి/ మరి మంత్రతంత్రములేల?' అన్నాడు. అంటే, మనసు సహకారం మనిషికి ఎంత ప్రధానమైనదో దీని ద్వారా తెలుస్తున్నది.

### రామదాసు కీర్తనల్లో!

తెలుగునాట భజనల్లో తప్పకుండా వినవచ్చేవి రామదాసు కీర్తనలు. కంచర్ల గోపన్న తన భక్తి రచనల ద్వారా భక్త రామదాసుగా పేరుగాంచారు. అయితే రామదాసు తన మనసుకు, కేవలం రామునిపై భక్తి, వైరాగ్యాలనే కాకుండా, సామాజిక బాధ్యతను కూడా బోధించాడు. 'శ్రీరాముల దివ్య నామ స్మరణ చేయుచున్న చాలు ఘోరమైన తపములను / కోరనేటికే మనసా భాగవతుల పాదజలము/ పైన చల్లుకొన్న చాలు భగీరథికి పోయ్యేననే భ్రాంతి ఏటికే ' అంటూ ఒక చరణంలో, మరో చరణంలో సామాజిక బాధ్యతగా%్ఞ% 'పరుల హింస చేయకున్న /పరమ ధర్మమంతె చాలు/ పరుల రక్షింతునని/పల్క నేటికే దొరకాని పరుల ధనముల దోచక ఉండితె చాలు గురుతుగాను గోపురము, కట్టనేటికే మనసా' అంటూ ఘోరమైన తపస్సులు చేయవలసిన అవసరం లేదని, మహాభక్తుల పాద జలము చాలు, గంగానది వద్దకు వెళ్లనవసరం లేదనీ చాలా చక్కగా చెప్పారు. అలాగే పరాయివాళ్ల ధనం మీద ఆశపడి వాటిని దోచి పేరు రావడానికి గుడి గోపురాలు కట్టించినా నిష్ఫలమని సామాజికపరంగా అందరికీ కనువిప్పు కలిగించే విధంగా కీర్తనలు చేశారు. మనసుకీ, మనిషికీ మార్గనిర్దేశనం చేయగల ఈ కీర్తన, సాహిత్యపరంగా రామదాసుచే కావించబడిన ఒక గొప్ప మానస సంబోధన.

### లలిత సంగీతం...

గ్రామ ఫోన్ రికార్డులు, రేడియోల ద్వారా జనంలోకి చేరిన సంగీత రీతి లలిత సంగీతం. శాస్త్రీయ సంగీతానికి భిన్నంగా నూతనంగా ఉండే ఈ లలితగీతాలు సంగీతం, ప్రకృతి, ప్రేమా, భక్తి వైరాగ్యం దాకా స్పృశించని అంశం లేదు. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది. లలిత సంగీత లక్షణాన్ని బాలాంతరపు రజనీకాంతరావు ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర రెండవ భాగంలో చెప్పారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, దాశరథి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, బసవరాజు అప్పారావు, నండూరి వెం కట సుబ్బారావు, బాపిరాజు, బాలాంతపు రజనీకాంతరావు వంటి రచయితలు.. విశ్వనాథ, సాలూరి రాజేశ్వరరావు, చిత్తరంజన్ వంటి స్వరకర్తలు.. ఘంటసాల, బాలమురళికృష్ణ, బాల సరస్వతి, అనసూయ, సుశీల, శ్రీరంగం గోపాలరత్నం వంటి గాయక శిఖామణులు లలిత సంగీతానికి పరిపుష్టిని చేకూర్చారు. మల్లవరపు విశ్వేశ్వర రావు రచించిన ఒక మానస బోధగేయం%్ఞ% 'మరపురాని కలలు కని, మరుదినమ్ము మేలుకొని నిరాశలే/ మిగులునని తెలుసుకొంటివా మనసా/ అలసి యుంటివా మనసా ప్రేమ నిన్న రోజుదని/ నేడు కరిగిపోయెననీ/ వేదనయే రేపటనీ తెల్ల మాయెనా! గుండెలు తల్లడిల్లెనా! మనసా! అలసటా యెనా మనసా!' అంటూ ప్రేమలో విఫలమైనప్పుడు మనసు పడే బాధను చక్కగా వివరిస్తుంది. ఒకరిపై ప్రేమ కలగాలన్నా లేదా ఏ విధమైన భావన కలగాలన్నా మనసుదే కీలకపాత్ర. కనుక ఈ గీతంలో ప్రేమ విఫలమైనప్పుడు కలిగే బాధను మనసే పడుతున్నట్టు భావించి కవి ఈ గీతాన్ని రాశారు. అలాగే కృష్ణశాస్త్రి కూడా 'ఒదిగిన మనసున, పొదిగిన భావం' అన్న లలితగీతానికి ఈమని శంకరశాస్త్రి సంగీతం సమకూర్చారు.

### జానపద సాహిత్యంలో

జానపద సంగీతం, సాహిత్యం పల్లె ప్రజల్లో అసువుగా పుట్టాయి. వీటికి సాధారణంగా రచయితలుండరు. ఉన్నా తెలియదు. పల్లెల్లో బుర్రకథలు, హరిదాసులు, యాచకుల వద్ద మనకు వినిపిస్తూ ఉంటాయి. ఇటువంటి వాటిలో ఎక్కువగా మనసుకు సంబంధించిన జ్ఞాన, వైరాగ్యాలను చూపే తత్వసాహిత్యం ఉంటుంది. 'ఇల్లు వాకిలి నాది ఇల్లాలు నాదనచు ఏల భ్రమసితివయ్య మనసా! కాలుని వలలోన/కానక చిక్కితివి కడతేరుటే త్రోవమనసా ఒంటరిగ యాగంటి దాసుని మదిలోన జంట బాయక వుండు మనసా' అంటూ సాగిన జానపద గేయం యాగంటి లక్ష్మప్ప రాసిన గేయంగా, 'ఆంధ్రుల కీర్తన వ్మాయ కళాసేవ' అని ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ గ్రంథంలో ఉన్నది. ఇటువంటి జానపద గేయాలు జ్ఞాన భాండాగారాలు. తర్వాతి తరాలవారి కోసం వీటిని భద్రపరచడం మన బాధ్యత.

### చలనచిత్ర సంగీతం..

మనసు గురించి పద్యాలతో ప్రారంభమై, నవరసాలను కురిపిస్తూ, అనేక రీతులను తనలోకి తీసుకుంటూ శాస్త్రీయ, లలిత, జానపద సంగీతాలకు దీటుగా చలనచిత్ర సంగీతం ఆవిర్భవించింది. సినీ గేయ రచయితల లో ఒకరైన ఆత్రేయకు మనసు కవి అని పేరు. మనసునే ప్రధాన కవితా వస్తువుగా తీసుకొని ఆయన ఎన్నో పాట లు రాశారు. వాటిలో మనసు స్వరూపాన్ని, స్వభావాన్నీ చక్కగా చూపిన ఈ పాట 'గుప్పెడు మనసు' లోనిది. 'మౌనమే నీ భాష ఓ మూగ మనసా తలపులు ఎన్నెన్నో కలలుగా కంటావు కల్లలు కాగానే కన్నీరు అవుతావు చీకటి గుహ నీవు చింతల చెలి నీవు నాటక రంగానివే మనసా/ ఎందుకు వలచేవో /ఎందుకు వగచేవో'.. ఎందుకు రగిలేవో మనసా' అని ఈ పాట సాగుతుంది. మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడిన ఈ పాట ప్రేక్షకుల మనసును దోచుకున్నది. నిజానికి, అనుకూల పరిస్థితుల్లో కంటే ప్రతికూల పరిస్థితుల్లోనే మనసు ఉనికిని గుర్తిస్తాం. ఇలా క్షణిక ఆనందాల వైపు తిరిగే మనసును, దాని స్వభావాన్ని ఎత్తి పొడుస్తూ, బతిమాలుతూ, ప్రేమ, ఆనందం, బాధ కలబోస్తూ, మనసు మీద రాసిన కవిత్వం, సాహితీ ప్రపంచంలో ఒక విశిష్ట స్థానం సంపాదించుకున్నది. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది.

## విద్యార్థి నాయకుల అరెస్టును ఖండించిన వేములవాడ పట్టణ బిజెపి



**వేములవాడ, సెప్టెంబర్ 8 (తెలంగాణ సేన) :** వేములవాడ పట్టణ బిజెపి శాఖ విద్యార్థి నాయకుల అరెస్టును ఖండించింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ, అగ్రహారం డిగ్రీ కాలేజీలో కేవలం 500-600 మంది విద్యార్థులకు మాత్రమే వసతులు ఉన్నా, జేఎన్టీయూ విద్యార్థులను ఇదే కాలేజీలో కొనసాగించడం తగదని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే,జేఎన్టీయూకు కేటాయించిన భూమిలో వెంటనే కాలేజీ నిర్మించి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రేగుల మల్లికార్జున్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వెంటనే వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంటి మహేష్,అనిల్, రంజిత్ పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో నర్సంపేటలో బకాయిలు చెల్లించాలని బిక్షాటన





**నర్సంపేట తెలంగాణ సేన :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల చేయాలని భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కన్వీనర్ బానోతు శ్రవణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసినటువంటి స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారనీ, పేద మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ బకాయిలు విడుదల చేయకపోవడంతో వారు చదువులకు దూరమవుతున్నారనీ అన్నారు, పైతరగతులకు వెళ్లాలంటే వారికి యొక్క సర్టిఫికెట్ కళాశాల యజమాన్యాలు ఇవ్వకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారనీ మాట్లాడారు, విద్యార్థులు ఇబ్బందులు పడతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం విద్యార్థులను పట్టించుకోకుండా విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు పోతుంది, ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏబీవీపీ నేడు ఒకటే హెచ్చరిస్తుంది వెంటనే విద్య రంగ సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఏబీవీపీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలియజేస్తుంది అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సంతోష్, సిద్దు, గణేష్, అభిలాష్, ప్రవీణ్, నాగరాజు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు స్వీకరించి పరిష్కారానికి ఆదేశించి

**దరఖాస్తులు తీసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**154 దరఖాస్తుల రాక**







**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 8 (తెలంగాణ సేన) :** ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 154 వచ్చాయి.రెవెన్యూ శాఖకు సంబంధించి 49, డీఆర్డీఓకు 32, గృహ నిర్మాణ శాఖకు 14, జిల్లా విద్యాధికారి కార్యాలయం 13, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 11, ఉపాధి కల్పన శాఖకు 7, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి ఐదు, ఎస్డీసీ, డీసీఎస్ఓ కు మూడు చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్పీ ఆఫీస్, ఈఓ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండు చొప్పున, ఎస్సీ కార్పొరేషన్, ఏడీ ఎస్ఎల్ఆర్, జిల్లా వ్యవసాయ అధికారి, ఏడీ మైన్స్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, జిల్లా వైద్యాధికారి, నీటి పారుదల శాఖ అధికారి, ఈఈ పీఆర్, డీఐఈఓ, ఎల్డీఎం, మార్కెటింగ్ శాఖకు ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోజూ ఉదయం కడుపులో మంటగా ఉంటుందా అయితే ఈ చిట్కాలను పాటించండి



సాధారణంగా చాలా మంది అప్పుడప్పుడు అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కారం, మసాలాలు ఉన్న ఆహారాలను అధికంగా తినడం, వేళ తప్పించి భోజనం చేయడం, టీ, కాఫీలను అతిగా తాగడం, భోజనం ఎక్కువగా తీసుకోవడం వంటి అనేక కారణాల వల్ల అసిడిటీ వస్తుంది. దీంతో ఏం చేయాలో తోచదు. మెడికల్ షాపుకు వెళ్లి మందులను కొని తెచ్చి వేసుకుంటారు. అయితే దీర్ఘకాలంలో ఇలా చేయడం మంచిది కాదు. దీంతో పలు సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. ఇక కొందరికి రోజంతా అసిడిటీ ఉండదు. కానీ ఉదయం పూట మాత్రం అసిడిటీ ఉంటుంది. ఇలాంటి వారు కింద చెప్పిన పలు చిట్కాలను పాటించడం వల్ల అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. దీంతో ఎంతగానో రిలీఫ్ లభిస్తుంది.

**నిమ్మరసం..**

అసిడిటీ సమస్యను తగ్గించడంలో నిమ్మరసం ఎంతగానో పనిచేస్తుంది. అయితే నిమ్మరసం కూడా యాసిడ్‌ను కలిగి ఉంటుంది కదా.. అని చాలా మంది అనుకుంటారు. కానీ నిజానికి నిమ్మరసాన్ని మనం తాగితే అది మన శరీరంలో చేరాక ఆమ్లత్వాన్ని కోల్పోతుంది. దీంతో మనకు మేలు జరుగుతుంది. కనుక అసిడిటీ సమస్య ఉన్నవారు నిరభ్యంతరంగా నిమ్మరసం తాగవచ్చు. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త నిమ్మరసం కలిపి తాగితే అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అజీర్ణం కూడా తగ్గుతుంది. ఇక ఉదయాన్నే పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో కలబంద రసాన్ని సేవిస్తున్నా కూడా జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో కలబంద ఎంతగానో పనిచేస్తుంది. కలబంద రసాన్ని సేవిస్తుంటే అసిడిటీ నుంచి తక్షణమే ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు గ్యాస్, కడుపు ఉబ్బరం కూడా తగ్గుతాయి.

**సోంపు గింజలు..**

ఉదయం అసిడిటీ ఎక్కువగా ఉంటే దాన్ని తగ్గించేందుకు సోంపు గింజలు కూడా ఎంతగానో పనిచేస్తాయి. సోంపు గింజలను తీసుకుని నోట్లో వేసుకుని నమిలి తింటుంటే అసిడిటీ తగ్గుతుంది. లేదా సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుండవచ్చు. దీంతో కూడా జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. రోజుకు రెండు సార్లు భోజనానికి ముందు అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో సేవించాలి. అల్లం రసం కడుపులో మంటను తగ్గిస్తుంది. పొట్టను ప్రశాంతంగా ఉండేలా చూస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది.

**చల్లని పాలు..**

వేడి పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం పెరుగుతుంది. కానీ చల్లని పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం తగ్గుతుంది. దీంతో అసిడిటీ నుంచి బయట పడవచ్చు. కనుక కడుపులో మంటగా ఉన్నప్పుడు వేడి పాలను కాకుండా చల్లని పాలను తాగితే మేలు జరుగుతుంది. కడుపులో రోజంతా మంటగా ఉండేవారు కొబ్బరినీళ్లను తాగుతుండాలి. దీంతో చక్కని ఉపశమనం లభిస్తుంది. అలాగే తులసి ఆకులను నేరుగా అలాగే తింటున్నా కూడా కడుపులో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల కడుపులో మంటను తగ్గించుకోవచ్చు. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది.

## కలబందను అసలు ఎలా తీసుకోవాలి



ఆయుర్వేద ప్రకారం కలబంద ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కలబందలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కలబంద గుజ్జును తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. చాలా మంది ప్రస్తుతం కలబందను ఇండ్లలోనే పెంచుతున్నారు. దీంతో మనకు కలబంద ఎప్పుడు కావాలంటే అప్పుడు లభిస్తుంది. ఇక మార్కెట్‌లోనూ కలబంద జ్యూస్‌ను విక్రయిస్తున్నారు. దీన్ని కూడా మనం ఉపయోగించవచ్చు. అయితే కలబంద నిజంగా మనకు ఆరోగ్య ప్రదాయిని అనే చెప్పవచ్చు. కలబంద జ్యూస్‌ను తాగడం లేదా కలబంద గుజ్జును ఉపయోగించడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అందానికి, శిరోజాల సంరక్షణకు కూడా కలబంద ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే దీన్ని ఎలా తీసుకోవాలి అనే విషయం చాలా మందికి తెలియదు.

### ఇలా తీసుకోవాలి..

కలబంద గుజ్జు లేదా జ్యూస్‌ను నేరుగా అలాగే తీసుకోవచ్చు. అయితే కలబంద రుచి కొందరికి నచ్చకపోవచ్చు. ఇది కొందరికి చేదుగా, వగరుగా అనిపిస్తుంది. కనుక అలాంటి వారు తేనెను చేర్చి తీసుకోవచ్చు. అయితే కలబందను అలర్జీలు ఉన్నవారు తీసుకోకూడదు. కలబందను తింటే కొందరికి పడదు. దీంతో వారికి చర్మంపై దురదలు వస్తాయి. కొందరికి వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఈ సమస్యలు ఎదుర్కొనే వారు కలబందను తినకూడదు. కలబందలో మన శరీరానికి ఉపయోగపడే అనేక ఔషధ గుణాలతోపాటు విటమిన్లు, మినరల్స్ కూడా ఉంటాయి. అందువల్ల కలబందను రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు.

### రోగ నిరోధక శక్తికి..

కలబందను రోజూ ఒక టీస్పూన్ మోతాదులో జెల్ తినవచ్చు. అదే జ్యూస్ అయితే రోజూ 30 ఎంఎల్ మోతాదులో తాగవచ్చు. కలబందలో విటమిన్లు ఎ, సి, ఇ, పలు రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. కలబందలో ఉండే విటమిన్ ఎ మన శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే కంటి చూపును మెరుగు పరుస్తుంది. కలబందను రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు పెరిగి కళ్లద్దాలను తీసి పడేస్తారు. ఇక కలబందలో ఉండే విటమిన్ సి మన శరీర ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. తీవ్రమైన వ్యాధులు రాకుండా ఉంటాయి.

### శిరోజాలు, ముఖానికి..

కలబంద మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. కలబందను రోజూ తింటుంటే జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం తగ్గుతాయి. జీర్ణవ్యవస్థలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. కలబంద శిరోజాలు, ముఖానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. దీంతో తయారు చేసే ఫేస్ ప్యాక్ లేదా హెయిర్ ప్యాక్‌లను ఉపయోగించడం వల్ల ముఖం కాంతివంతంగా మారడమే కాదు, శిరోజాలు ఆరోగ్యంగా కూడా ఉంటాయి. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఇలా కలబంద వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం- 09- 09- 2025

## వైజాగ్ పెట్రోలియం కంపెనీపై పిడుగుపాటు.. భారీగా ఎగిసిపడిన మంటలు



విశాఖపట్నంలోని ఈస్టిండియా పెట్రోలియం కంపెనీలో భారీ ప్రమాదం జరిగింది. నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కంపెనీలోని పెట్రోల్ ఫిల్టర్ ట్యాంక్‌పై పిడుగుపడింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. విశాఖపట్నంలోని ఈస్టిండియా పెట్రోలియం కంపెనీలో భారీ ప్రమాదం జరిగింది. నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కంపెనీలోని పెట్రోల్ ఫిల్టర్ ట్యాంక్‌పై పిడుగుపడింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. 20 ఫైరింజన్లతో ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కాగా, వైజాగ్‌లో అగ్నిప్రమాద ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. అగ్నిమాపక శాఖ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.పెట్రోలియం కంపెనీలో ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు.

## సీఎం పర్యటన ఉంది.. తాడిపత్రి విడిచిపెట్టి వెళ్లండి.. కేతిరెడ్డికి మళ్లీ పోలీసుల షాక్



సుప్రీంకోర్టు పర్మిషన్‌తో తాడిపత్రిలోకి అడుగుపెట్టిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి పోలీసులు మరోసారి షాకిచ్చారు. వెంటనే తాడిపత్రి విడిచిపెట్టి వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు సుప్రీంకోర్టు పర్మిషన్‌తో తాడిపత్రిలోకి అడుగుపెట్టిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి పోలీసులు మరోసారి షాకిచ్చారు. వెంటనే తాడిపత్రి విడిచిపెట్టి వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 10వ తేదీన అనంతపురంలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో కేతిరెడ్డికి పోలీసులు ఈ సూచన చేయడం గమనార్హం.ఈ నెల 10వ తేదీన అనంతపురం జిల్లాలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. ఈ క్రమంలో పోలీసు బలగాలను ముఖ్యమంత్రి పర్యటనకు కేటాయించారు. దీంతో కేతిరెడ్డి పెద్దారెడ్డి భద్రత కల్పించడం వీలుకాదని.. అందుకే తాడిపత్రి నుంచి వెళ్లిపోవాలని సూచించారు. సీఎం చంద్రబాబు పర్యటన అనంతరం తిరిగి తాడిపత్రికి రావాలని సలహా ఇచ్చారు. పోలీసుల సూచనలతో తాడిపత్రి నుంచి తన స్వగ్రామం తిమ్మంపల్లికి కేతిరెడ్డి వెళ్లిపోయారు.తాడిపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డి వర్సెస్ జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేతిరెడ్డిని తాడిపత్రిలోకి అడుగుపెట్టనీయకుండా ఆయన్ను జేసీ అనుచరులు అడ్డుకుంటున్నారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు కూడా కేతిరెడ్డిని వెనక్కి పంపించేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించడంతో.. ఆగస్టు 18వ తేదీన పోలీసులే స్వయంగా కేతిరెడ్డిని తాడిపత్రిలో దించిరావాలని ఆదేశాలు ఇచ్చింది. కానీ అదే రోజున జేసీ వేరే ఈవెంట్ ఏర్పాటు చేయడంతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు తాడిపత్రికి రావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటంతో హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కేతిరెడ్డిని తాడిపత్రిలోకి అడుగుపెట్టనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం పోలీసులు ఏపీ హైకోర్టును ఆశ్రయించడంతో.. కేతిరెడ్డిని తాడిపత్రికి రావద్దని ఆదేశించింది. దీనిపై తాజాగా కేతిరెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు తాడిపత్రికి వెళ్లేందుకు కేతిరెడ్డికి అనుమతినిచ్చింది. అవసరమైతే ప్రైవేటు బందోబస్తును కూడా ఏర్పాటు చేసుకోవచ్చని సూచించింది. ఈ క్రమంలో ఆయన భారీ పోలీసుల బందోబస్తు నడుమ తాడిపత్రిలోకి అడుగుపెట్టారు. కానీ తాడిపత్రిలోకి వచ్చిన 24 గంటల్లోనే మళ్లీ పట్టణాన్ని విడిచి వెళ్లాల్సి రావడంపై ఇప్పుడు రాజకీయంగా పెద్ద చర్చ జరుగుతోంది

## మూడు గంటల హైడ్రామా.. ఎట్టకేలకు ఏపీ లిక్కర్ స్కాం నిందితుల విడుదల



ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఎట్టకేలకు ముగ్గురు నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప విడుదల అయ్యారు. వీరి రిలీజ్ సందర్భంగా విజయవాడ సబ్ జైలు వద్ద దాదాపు మూడు గంటల పాటు హైడ్రామా కొనసాగింది ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఎట్టకేలకు ముగ్గురు నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప విడుదల అయ్యారు. వీరి రిలీజ్ సందర్భంగా విజయవాడ సబ్ జైలు వద్ద దాదాపు మూడు గంటల పాటు హైడ్రామా కొనసాగింది. అధికారులు జాప్యం చేయడంతో జైలు బయట న్యాయవాదులు, లోపల నిందితులు ఆందోళనకు దిగారు. ఉద్రిక్తతల నేపథ్యంలో నిందితులను జైలు అధికారులు బయటకొచ్చారు.ఏపీ లిక్కర్ స్కాం కేసులో సీఎంవో మాజీ కార్యదర్శి కె. ధనంజయ రెడ్డి ఏ 31గా, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి ఏ32గా, బాలాజీ గోవిందప్ప ఏ33గా ఉన్నారు. వీరికి విజయవాడ ఏసీబీ కోర్టు శనివారం నాడు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో వారు నిన్న సాయంత్రమే జైలు నుంచి విడుదల కావాల్సి ఉంది. బెయిల్ ఆర్డర్లు తీసుకుని వారి తరఫు న్యాయవాదులు విజయవాడ సబ్ జైలుకు వెళ్లారు. రాత్రి 8.30 గంటల వరకు జైలు వద్దే ఉన్నప్పటికీ.. సమయం అయిపోయాక వచ్చారనే సాకుతో నిన్న జైలు నుంచి విడుదల చేయలేదు. దీంతో ఇవాళ ఉదయమే బెయిల్ ఆర్డర్లతో న్యాయవాదులు విజయవాడ సబ్ జైలుకు వెళ్లారు. కానీ జైలు సూపరింటెండెంట్ మచిలీపట్నం నుంచి బస్సులో వస్తున్నారని.. కాసేపు ఆగాలని చెబుతూ దాదాపు 3 గంటల పాటు వెయిట్ చేయించారు.జైలు అధికారుల తీరుపై న్యాయవాదులు మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగానే విడుదల ప్రక్రియను ఆలస్యం చేస్తున్నారని సబ్ జైలు బయట ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు సబ్ జైలులో నిందితులు కూడా ఆందోళన చేపట్టారు. బెయిల్ ఇచ్చినా విడుదల చేయకపోవడంతో జైలు లోపల గేటు దగ్గర నినాదాలు చేశారు. బెయిల్ వచ్చిన మమ్మల్ని జైల్లో బంధించారని ధనుంజయ్ రెడ్డి మండిపడ్డారు. కోర్టులంటే ప్రభుత్వానికి గౌరవం లేదని.. మళ్లీ ఏదో కేసు పెట్టి జైలులో బంధించాలని చూశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అవే బారులు.. అవే అవస్థలు.. యూరియా కోసం తప్పని తిప్పలు



రాష్ట్రవ్యాప్తంగా యూరియా బస్తాలకోసం రైతులు బారులు తీరుతూ అవస్థలు పడ్డారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కంకర బోర్డులోని పీఏసీఎస్ కేంద్రానికి 250 బస్తాల యూరియా రాగా 750 మంది రైతులు లైన్‌లో ఉండడంతో వాటిని ఎలా పంపిణీ చేయాలో అర్థంకాకఅధికారులు,పోలీసులుతలలు పట్టుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా యూరియా బస్తాలకోసం రైతులు బారులు తీరుతూ అవస్థలు పడ్డారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కంకర బోర్డులోని పీఏసీఎస్ కేంద్రానికి 250 బస్తాల యూరియా రాగా 750 మంది రైతులు లైన్‌లో ఉండడంతో వాటినిఎలాపంపిణీ చేయాలో అర్థంకాక అధికారులు,పోలీసులుతలలు పట్టుకున్నారు. కురవి సొసైటీలో మూడు రోజుల క్రితం కూపన్లు ఇచ్చిన రైతులకు ఎస్పీసుధీర్‌రాంనాథ్‌కేకన్‌దగ్గరు ండి యూరియాపంపిణీచేయించా రు. గుంద్రాతిమడుగు,దంతాలపల్లి పీఏసీఎస్ వద్ద ఒక్కోరైతుకు ఒక్కోబస్తా చొప్పున అందజేశారు. నర్సింహులపేట పీఏసీఎస్ వద్ద రైతులు తిండీతిప్పలు మాని బారులుతీరారు. నెల్లికుదురు మండలం శ్రీరామగిరి, ఎర్రబెల్లిగూడెం సొసైటీ కేంద్రాల్లో పోలీసు పహరాలో యూరియా పంపిణీ చేశారు. బయ్యారం రైతువేదికలో తాగునీరు లేక తీవ్ర ఇబ్బందిపడ్డారు. వరంగల్ జిల్లా బంజరుపల్లిలోని ఫర్టిలైజర్ షాపువద్ద భారీ వర్షంలోనూ రైతులు లైన్‌లో నిలబడ్డారు. కరీంనగర్ జిల్లా వెన్కేపల్లి-సైదాపూర్ సింగిల్‌విండో వద్ద 600 మందికి రైతులు బారులు తీరారు. సీఐతోపాటు ఇద్దరు ఎస్‌ఐలు పర్యవేక్షించారు. వరంగల్ జిల్లా ఖానాపురం మీదుగా యూరియా లారీలు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి తరలివెళ్తుండగా గమనించిన స్థానిక రైతులు ఎన్‌హెచ్ 365 జాతీయ రహదారిపై ధర్నా చేశారు. ఎస్సై రఘుపతి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి ఆందోళనను విరమింపజేశారు.'మీ మీద మన్ను వొయ్య'రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులపై దుమ్మెత్తి పోసిన మహిళా రైతుమహబూబాబాద్, సెప్టెంబర్ 7(నమస్తే తెలంగాణ): 'మీ మీద మన్ను పొయ్యా.. ఒక్క బస్తా ఇయ్యరా..! ఇదేమి ప్రభుత్వం'.. అంటూ ఓ మహిళా రైతు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులపై దుమ్మెత్తి పోసింది. వివరాల్లోకి వెళితే.. ఆదివారం మహబూబాబాద్ కంకరబోర్డులోని పీఏసీఎస్‌లో అధికారులు యూరియా పంపిణీ చేపట్టారు. వారం క్రితం కూపన్లు తీసుకున్న రైతులు లైన్‌లో నిలుచున్నారు. ఒకే బస్తా ఇవ్వడంతో ఆగ్రహించిన మహిళా రైతు తనకు మూడు ఎకరాల భూమి ఉంటే ఒక బస్తా ఏమి సరిపోద్ది అంటూ ఆందోళనకు దిగింది. పోలీసులు బయటకు పంపడంతో తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయిన మహిళా రైతు 'మీ మీద మన్ను పొయ్య.. ఎందుకు మమ్మల్ని పరేషాన్ చేస్తున్నరు' అంటూ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులపై దుమ్మెత్తి పోసింది. తిట్లు, శాపనార్థాలు చేస్తుండడంతో పోలీసులు అకడ నుంచి చల్లగా జారుకున్నారు

# మహేశ్‌ది ప్రభుత్వ హత్యే!..

**సీఎం, సీతక్క క్షమాపణలు చెప్పాలి**

**బాధిత కుటుంబానికి 50 లక్షలివ్వాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**బాధిత కుటుంబానికి ఫోన్‌లో పరామర్శ**

**పిల్లల పేరిట నగదు జమ చేస్తానని హామీ**

**ఫేక్ వీడియో తీసింది ఆ ఇద్దరే:జ్యోతి**



6 నెలలుగా జీతాలు రాక బలవన్మరణం: కేటీఆర్ 'ములుగులో మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు మైదం మహేశ్‌ది ఆత్మహత్య కాదు.. ముమ్మాటికీ సర్కారు హత్యే' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆరు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతోనే మహేశ్ పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మైదం మహేశ్ కుటుంబానికి బీఆర్ఎస్ తరఫున అండగా ఉంటాం. ఆయన ముగ్గురు బిడ్డలను కేసీఆర్ తరఫున ఆదుకుంటాం. పార్టీ ద్వారా పిల్లల పేరిట నగదు జమ చేయిస్తాం. రెండు రోజుల్లో రెడ్కో మాజీ చైర్మన్ సతీశ్ వచ్చి నగదును అందిస్తారు.. మీరు అధైర్యపడవద్దు. -కేటీఆర్హైదరాబాద్, సెప్టెంబర్ 7 (నమస్తే తెలంగాణ)/ములుగు: 'ములుగులో మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు మైదం మహేశ్‌ది ఆత్మహత్య కాదు.. ముమ్మాటికీ సర్కారు హత్యే' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ధ్వజమెత్తారు.ఆరు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతోనే మహేశ్ పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. బలవన్మరణానికి అసమర్థ కాంగ్రెస్ సర్కారే కారణమని విమర్శించారు. ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క బాధ్యత వహించి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికుడు మహేశ్ మృతిపై కేటీఆర్ ఆరా తీశారు. ఆయన ఆదేశాల మేరకు రెడ్కో మాజీ చైర్మన్ వై సతీశ్‌రెడ్డి ఆదివారం ములుగు జిల్లా మాధవరావుపల్లి గ్రామంలోని మృతుడి ఇంటికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కేటీఆర్‌తో మహేశ్ తల్లి, ఇతర కుటుంబ సభ్యులను మాట్లాడించారు. ఈ సందర్భంగా మహేశ్ మృతికి గల కారణాలను కేటీఆర్ తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మహేశ్ మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. అంతకుముందు మహేశ్ మృతిపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. 6 నెలలుగా వేతనాలందక పోవడంతోనే మహేశ్ ఆత్మహత్య చేసుకున్నాడని, కాంగ్రెస్ పాలనలో మున్సిపల్ సిబ్బందికి కనీసం వేతనాలు చెల్లించలేని దుస్థితి నెలకొనడంబాధాకరమనిపేర్కొ న్నారు.మంత్రిసీతక్కనియో జకవ ర్గమైన ములుగులో జరిగిన ఈ దారుణ ఘటనకు సీఎం, మంత్రిదే బాధ్యతని తేల్చిచెప్పారు.వైఫల్యాలను కప్పి పుచ్చుకొనేందుకేదుష్ప్రచారం బాధి తకుటుంబాన్ని ఆదు కోవాల్సిన సర్కారు..మహేశ్‌మరణంపై దుష్ప్ర చారం చేయడం దుర్మార్గమని కేటీఆర్ ధ్వజమెత్తారు. మంచినీళ్లు అనుకొని పురుగుల మందు తాగానంటూ చెప్పిన ఓ ఫేక్ వీడియోను సృష్టించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆదుకోవాల్సిన సర్కారే ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టిందని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు చర్యలతో ప్రభుత్వ ఘోర వైఫల్యాలను కప్పిపుచ్చుకోలేరని హెచ్చరించారు. సోషల్ మీడియా ముసుగులో తప్పించుకునేందుకు యత్నిస్తున్న కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని స్పష్టంచేశారు. మహేశ్ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, అతడి భార్యకు ప్రభుత్వం ఉద్యోగమిచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే బాధిత కుటుంబానికి, కార్మికులకు న్యాయం జరిగేదాకా బీఆర్ఎస్ పోరాడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని తేల్చిచెప్పారు.జీతమివ్వకుండా శ్మశానంలో పనిచేయించారు: మహేశ్ తల్లిబీఆర్ఎస్ నేతల ద్వారా కేటీఆర్ మహేశ్ తల్లితో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె భోరున విలపించారు. ఉబికి వస్తున్న కన్నీళ్లను దిగమింగుకుంటూ కొడుకు మృతికి గల కారణాలను ఏకరువు పెట్టింది. తన కొడుకుకు ఆరు నెలలుగా జీతమివ్వకుండా శ్మశానంలో పనిచేయించారని చెప్పారు. 'మహేశ్‌కు నలుగురు ఆడపిల్లలని, గతంలో ఒక బిడ్డకు జ్వరం రాగా.. పైసల కోసం తిప్పలు పడితే రూ.2 వేలే ఇచ్చారని.. చికిత్సకు డబ్బు లేకపోవడంతో పాప ప్రాణాలు కోల్పోయిందని ఆవేదన వ్యక్తంచేసింది. కొన్ని రోజుల కింద మరోక బిడ్డకు జ్వరమొస్తే రూ.2 వేలు అప్పు తెచ్చి దవాఖానలో వైద్యం చేయించిందని కన్నీటిపర్యంతమైంది. ఆరు నెలల నుంచి జీతాలందకపోవడంతో భార్యాపిల్లలు తిండికి టికానా లేక అవస్థలు పడుతున్నారని ఆ మాతృమూర్తి వాపోయింది. ఇలాంటి దిక్కుతోచని స్థితిలో మున్సిపాలిటీ వాళ్లు శ్మశానవాటిక కోసం ఇచ్చిన గడ్డి మందును తాగి చనిపోయాడని వెల్లడించింది. ఆమె మాటలు విన్న కేటీఆర్ చలించిపోయారు. గతంలో ఇలాంటి ఇబ్బందులుండేవా? అని కేటీఆర్ అడగగా లేవని బదులిచ్చింది. ఆరు నెలల నుంచే కొడుకు చేతిలో చిల్లిగవ్వలేక అష్టకష్టాలు పడుతున్నాడని ఏకరువు పెట్టింది.మహేశ్ అన్న బిడ్డతో తప్పుడు మాటలుమహేశ్ అన్న బిడ్డ మైదం జ్యోతి తన బాబాయ్ మరణంపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని రెడ్కో మాజీ చైర్మన్ సతీశ్‌రెడ్డి దృష్టి కి తీసుకొచ్చారు. తన బాబాయ్ చనిపోయే ముందు ఎవరూలేని సమయంలో కిరీటి, రఘు వచ్చి నీళ్లు అనుకొని గడ్డి మందు తాగినట్టు బలవంతంగా చెప్పించి వీడియో తీసుకున్నారని చెప్పింది. బాబాయ్ మైకంలో లేని సమయంలో ఆయనతో బలవంతంగా మా ట్లాడించారని చెప్పింది. జీతం రాకపోవడం, మున్సిపల్ వాళ్లు పెట్టిన ఇబ్బందులతోనే చనిపోయాడని తెలిపింది. కేటీఆర్ ఆదేశాల మేర కు పార్టీ తరఫున ఆర్థికసాయం చేస్తామని సతీశ్‌రెడ్డి వారికి భరోసా ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, నాయకులు పోమానాయక్, భిక్షపతి, పోరిక విజయ్‌రామ్‌నాయక్, గజ్జి నగేశ్, కోగిల మహేశ్, ఆకుతోట చంద్రమౌళి, గరెగే రఘు ఉన్నా

## కూలిపోయిందన్న కాళేశ్వరం నీళ్లతో లక్షన్నర కోట్ల ప్రాజెక్టు!



కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దుష్ప్రచారం అంతాఇంతా కాదు. ప్రాజెక్టు నిర్మాణంలో లక్ష కోట్ల రూపాయలు వృథా అయ్యాయని, కూలిపోయిందని ప్రచారం చేస్తూ దానిని ఒక విఫల ప్రాజెక్టుగా ముద్ర వేసేందుకు ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేసింది. 'కాళేశ్వరం కూలింది.. కాళేశ్వరం కాదది కూలేశ్వరం.. ప్రాజెక్టుతో లక్ష కోట్లు వృథా అయినయ్'.. అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ఇప్పటి కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి సహా ఆ పార్టీ నేతలు చేసిన దుష్ప్రచారమిది! ఇలా కూలింది అని ప్రచారం చేసిన ఆ కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లనే రూ.లక్షన్నర కోట్లతో చేపడుతున్న మూసీ పునరుజ్జీవన పథకం కోసం రేవంత్ సర్కారు తరలించబోతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్న సాగర్ నుంచి 20 టీఎంసీల జలాలను మూసీకి మళ్లించే పనులకు నేడు శంకుస్థాపన చేయనున్నది.కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దుష్ప్రచారం అంతాఇంతా కాదు. ప్రాజెక్టు నిర్మాణంలో లక్ష కోట్ల రూపాయలు వృథా అయ్యాయని, కూలిపోయిందని ప్రచారం చేస్తూ దానిని ఒక విఫల ప్రాజెక్టుగా ముద్ర వేసేందుకు ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేసింది. ఘోష్ కమిషన్ వేసింది. అసెంబ్లీలో అర్ధరాత్రి కాళేశ్వరంలో అక్రమాలు జరిగాయని ప్రకటించి సీబీఐ విచారణకు ఆదేశించింది. కానీ, ఇప్పుడు అదే ప్రాజెక్టుపై ఆధారపడి లక్షన్నర కోట్ల రూపాయల మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మల్లన్న సాగర్ నుంచి 20 టీఎంసీల జలాలను మూసీనదికి తరలించే పనులకు రేవంత్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టేందుకు సర్వం సిద్ధమైంది. మూసీ పునరుజ్జీవన పథకంలో భాగంగా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ చెరువులను జలాలతో నింపేందుకు ఉద్దేశించిన గోదావరి డ్రింకింగ్ వాటర్ సీమ్ ఫేజ్-2, ఫేజ్-3 పథకానికి ముఖ్యమంత్రి సోమవారం శంకుస్థాపన చేయబోతున్నారు. అలాగే, కోకాపేట లేఅవుట్ సమగ్రాభివృద్ధి ప్రాజెక్టుకు కూడా సీఎం శంకుస్థాపన చేస్తారు. నియోపోలిస్ లే అవుట్ వద్ద ఓఆర్ఆర్ ఎగ్జిట్-1ఏపై హెచ్ఎండీఏ నిర్మించిన ఇంటర్ చేంజ్ ట్రంపెట్‌ను సీఎం ప్రారంభిస్తారు. ఇక, డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టులో భాగంగా మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి 20 టీఎంసీల నీటిని తరలిస్తారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలను ఆ నీటితో నింపి 17.5 టీఎంసీల జలాలను తాగునీటి అవసరాలకు, 2.5 టీఎంసీలను మూసీ పునరుజ్జీవనానికి కేటాయిస్తారు.పదేండ్ల తాగునీటి అవసరానికి కాళేశ్వరం నీళ్లురేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుతోపాటు హైదరాబాద్ మహానగర తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీటిని గోదావరి తాగునీటి ప్రాజెక్టు 2,3 దశలలో తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో రూ. 7,360 కోట్ల ఖర్చుతో రెండు ప్యాకేజీలుగా పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఇందులో ప్రభుత్వం 40 శాతం పెట్టుబడి వాటా పెట్టనుండగా, కాంట్రాక్ట్ కంపెనీ 60 శాతం నిధులు సమకూరుస్తుంది. ఆ పనులకు సంబంధించి గతంలోనే టెండర్లను ఆహ్వానిస్తూ జలమండలి నోటిఫికేషన్ జారీచేసింది. మేఘా, ఎల్అండ్‌టీ సంస్థలకు టెండర్ ఖరారు చేశారు. తాజాగా ఈ పనులకు రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయబోతున్నారు. 2,3 దశలకు సంబంధించిన పైప్‌లైన్‌లను రెండు వరసలుగా వేయనున్నారు. 3,000 ఎంఎం డయాతో రెండు పైప్‌లైన్లు వేసి 20 టీఎంసీల కాళేశ్వరం నీటిని మళ్లించనున్నారు. మొదటి ప్యాకేజీలో మల్లన్నసాగర్ నుంచి ఘనపురం వరకు, రెండో ప్యాకేజీలో ఘనపురం నుంచి ఉస్మాన్ సాగర్ వరకు పనులు చేపడతారు.మొదటి ప్యాకేజీకి రూ. 3,330.95 కోట్లుమల్లన్న సాగర్ నుంచి ఘనపురం వరకు నీటిని తరలించేందుకు రూ. 3,225.47 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఇందులో మల్లన్న సాగర్ వద్ద భారీ పంప్‌హౌస్, ఎలక్ట్రోమెకానికల్ ఎక్విప్‌మెంట్లతో కూడిన సబ్ స్టేషన్ నిర్మిస్తారు. దీంతోపాటు ఘనపురం వద్ద 1,170 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, 40 మిలియన్ లీటర్ల క్లియర్ వాటర్ రిజర్వాయర్, పంప్‌హౌస్‌లను నిర్మిస్తారు. దీనిని పదేండ్లపాటు నిర్వహించేందుకు రూ.105.48 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ రెండు కలిపి ప్రాజెక్టు విలువ రూ.3,330.95 కోట్లు అవుతుందని అధికారులు అంచనా వేశారు.రూ. 2052.72 కోట్లతో రెండో ప్యాకేజీఘనపురం నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌కు నీటిని తరలించే రెండో ప్యాకేజీకి రూ. 2,052.72 కోట్లు అవుతుందని అంచనా రూపొందించారు. ఘనపూర్ నుంచి ఉస్మాన్ సాగర్ వరకు 2,200 ఎంఎం వ్యాసార్థంతో కూడిన పైప్‌లైన్లు, ఘనపురం నుంచి ముత్తంగి వరకు 2,400 ఎంఎం వ్యాసార్థపు పైప్‌లైన్లు, కోకాపేట నుంచి ఉస్మాన్ సాగర్, ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) వెంట 3,000 ఎంఎం డయా పైప్‌లైన్ ద్వారా నీటి తరలిస్తారని జలమండలి అధికారులు తెలిపారు. 2,200 ఎంఎం పైప్‌లైన్ ద్వారా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ రిజర్వాయర్లను ఇంటర్ కనెక్ట్ చేస్తారు. వీటితోపాటు ఉస్మాన్ సాగర్ వద్ద 120 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, 10 మిలియన్ లీటర్ల క్లియర్ వాటర్ పంప్‌హౌస్ నిర్మించనున్నారు. ఆధునాతన సబ్‌స్టేషన్‌ను సైతం నిర్మించనున్నారు. దీంతోపాటు గోల్డెన్ మైల్ వద్ద 22.50ఎంఎల్ మెయిన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను నిర్మిస్తారు. హిమాయత్ సాగర్ వద్ద 70 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, 18 ఎంఎల్‌డీ క్లియర్ వాటర్ పంప్‌హౌస్, పంపింగ్ చేయడానికి సబ్‌స్టేషన్‌లను నిర్మించి అకడి పెట్టి..గోదావరి నుంచి హైదరాబాద్ తాగునీటి అవసరాలకు 30 టీఎంసీల నీటి కేటాయింపు ఉంది. ఇందులో 10 టీఎంసీల నీటిని ఎల్లంపల్లి నుంచి మొదటి దశ ద్వారా మళ్లించి వినియోగిస్తున్నారు. రెండో దశ కింద కొండపోచమ్మ సాగర్ నుంచి 10 టీఎంసీల నీటిని మళ్లించేలా కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా కేశవాపురం వద్ద 10 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించడానికి 2017 అక్టోబరులో రూ.4,777.59 కోట్లతో అప్పటి ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఇచ్చింది. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ కాంట్రాక్టు పద్ధతిలోనే ఈ పనిని చేపట్టాలని నిర్ణయించి టెండర్ పిలిచి 2018 ఫిబ్రవరిలో కాంట్రాక్టర్‌కు అప్పగించింది. రిజర్వాయర్‌ను డిజైన్ చేసేందుకు కన్సల్టెన్సీ సంస్థ వాప్కోస్‌కు అప్పగించింది. 2019 ఆగస్టులో నివేదిక ఇచ్చిన వాపోస్ రిజర్వాయర్ సామర్థ్యాన్ని10 టీఎంసీలు కాకుండా 5.04 టీఎంసీలకు తగ్గించాలని సిఫార్సు చేసింది. దీంతోపాటు అదనంగా కొండపోచమ్మ నుంచి 10 టీఎంసీల నీటిని మళ్లించి ఘనపూర్ వద్ద వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మించి సరఫరా చేయడానికి కూడా వాపోస్ సిఫార్సు చేసింది. ఈ పనులన్నింటినీ మొదట ఒప్పందం చేసుకొన్న నిర్మాణ సంస్థ ఎంఈఐఎల్‌కు అప్పగిస్తూ ఇస్తూ 2020లో ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. పనులు కూడా మొదలయ్యాయి. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక 2024 నవంబరు 5న కేశవాపురం వద్ద రిజర్వాయర్ నిర్మాణ పనిని రద్దుచేస్తూ ఉత్తర్వులు ఆదేశాలు జారీ చేశారు. కొండపోచమ్మ సాగర్ నుంచి కాకుండా మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తీసుకోవాలనే కొత్త ప్రణాళిక అమల్లోకి తెచ్చారు.మూసీ సుందరీకరణకు మూలం కాళేశ్వరమేరేవంత్‌రెడ్డి సర్కార్ ప్రస్తుతం లక్షన్నర కోట్లతో చేపట్టతలచిన మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు కేసీఆర్ సర్కార్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టే కీలకం కానుంది. గోదావరి జలాలను మూసీలో పోయడమే ప్రాజెక్టు ఉద్దేశం. అయితే గోదావరి జలాలు ఏవిధం గా వస్తాయంటే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన రిజర్వాయర్లు, సొరంగాలు, పంప్‌హౌస్‌లు, భారీ కాలువలు ఇతర నీటి సరఫరా వ్యవస్థను వినియోగించుకోవడం ద్వారానే. లేదంటే గోదావరి జలాలు మూసీకి చేరడం అసాధ్యం. సూటి గా చెప్పాలంటే మూసీ ప్రాజెక్టుకు మూలం కాళేశ్వరం ప్రాజెక్టే. మరి అలాంటప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు వృథా ఎలా అవుతుం ది? లక్ష కోట్లు వృథా అని ఇంతకాలం తా ము చేసిన ప్రచారం పూర్తిగా అబద్ధమని కాంగ్రెస్ ప్రభుత్వమే ఇప్పుడు మూసీ సుం దరీకరణ ప్రాజెక్టు ద్వారా తేల్చిచెప్పింది. అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్ అయినా కాళేశ్వరం ప్రాజెక్టు ఆధారపడి హైదరాబాద్ తాగునీటి వనరులకు కాంగ్రెస్ సర్కార్ రూపకల్పన చేయడం గమనార్హం. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఉద్దేశపూర్వకంగానే అసత్యప్రచారాలు చేయడం తప్పు మరేమీ లేదని రేవంత్‌రెడ్డి ప్రభుత్వమే అంగీకరిస్తున్నది



# నోట్లో పుండ్లు ఏర్పడి ఇబ్బందిగా ఉందా..?

అయితే ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించండి..! నోట్లో పుండ్లు అనేవి సహజంగానే చాలా మందికి వస్తుంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. ఇవి కొందరికి పెదవులపై వస్తే కొందరికి లోపలి వైపు వస్తాయి. కొందరికి నోట్లో నాలుకపై, నాలుక చుట్టూ లేదా కింద భాగంలో కూడా వస్తాయి.

నోట్లో పుండ్లు అనేవి సహజంగానే చాలా మందికి వస్తుంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. ఇవి కొందరికి పెదవులపై వస్తే కొందరికి లోపలి వైపు వస్తాయి. కొందరికి నోట్లో నాలుకపై, నాలుక చుట్టూ లేదా కింద భాగంలో కూడా వస్తాయి. కొందరికి చిగుళ్ల వాపులు కూడా వస్తాయి. రక్తస్రావం కూడా జరుగుతుంది. ఏం తినాలన్నా, తాగాలన్నా చాలా ఇబ్బందిగా ఉంటుంది. అయితే నోట్లో పుండ్లు అనేవి అనేక కారణాల వల్ల వస్తుంటాయి. బాగా వేడిగా ఉన్న ఆహారాలను తిన్నప్పుడు లేదా తాగినప్పుడు నోట్లో పుండ్లు ఏర్పడుతాయి.అలాగే టూత్ బ్రష్‌ను బలంగా వాడినా, పడని టూత్ పేస్ట్‌ను వాడినా, పోషకాహార లోపం ఉన్నా, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉన్నా, హార్మోన్ సమస్యల కారణంగా, పలు రకాల మందులను వాడడం వల్ల కూడా నోట్లో పుండ్లు ఏర్పడుతాయి. అయితే కొన్ని రకాల చిట్కాలను పాటిస్తే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఉప్పు నీళ్లు..**

ఉప్పు నీటిని నోట్లో పోసుకుని పుక్కిలించడం వల్ల నోట్లో ఉన్న పుండ్ల సమస్య నుంచి బయట పడవచ్చు. ఉప్పు నీటిలో యాంటీ సెప్టిక్ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఉండే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. దీంతో నోట్లోని పుండ్లు నయమవుతాయి. 1 టీస్పూన్ ఉప్పును ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో వేసి బాగా కలిపి ఆ నీళ్లను నోట్లో పోసుకుని 30 సెకన్ల నుంచి 1 నిమిషం పాటు బాగా పుక్కిలించాలి. ఇలా రోజుకు 3 నుంచి 4 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది. తేనెలో సహజసిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో పుండ్లను తగ్గిస్తాయి. నోట్లో ఉండే నొప్పి నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. తేనెను కొద్దిగా తీసుకుని నోట్లో పుండ్లు ఉన్న చోట నేరుగా రాయవచ్చు. ఇలా రోజుకు 2 నుంచి 3 సార్లు చేస్తుండాలి. దీంతో నోట్లోని పుండ్లు తగ్గిపోతాయి.

**కొబ్బరినూనె..**

నోట్లోని పుండ్లను తగ్గించేందుకు కొబ్బరినూనె కూడా పనిచేస్తుంది. ఇందులో లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది యాంటీ మైక్రోబియల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల నోట్లో ఉండే వాపులను తగ్గిస్తుంది. నోరు, నాలుకకు సంరక్షణ పొరగా నిలుస్తుంది. నోటి అల్సర్లను తగ్గిస్తుంది. కొద్దిగా కొబ్బరినూనెను తీసుకుని నోట్లో పుండ్లు ఉన్న చోట నేరుగా రాయాలి. రోజులో ఇలా మీకు వీలున్నన్ని సార్లు చేయాలి. దీంతో పుండ్లు తగ్గిపోతాయి. ఈ పుండ్లను తగ్గించేందుకు బేకింగ్ సోడాపేస్ట్ కూడా పనిచేస్తుంది. బేకింగ్ సోడా వల్ల నోట్లో అధికంగా ఉండే యాసిడ్ల ప్రభావం తగ్గుతుంది. దీంతో నోట్లోని పుండ్లు తగ్గిపోతాయి. ఇందుకు గాను కొద్ది మొత్తంలో బేకింగ్ సోడాను తీసుకుని కొన్ని చుక్కల నీటితో కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని నోట్లో ఉండే పుండ్లపై రాయాలి. కాసేపు అయ్యాక నోట్లో నీళ్లు పోసుకుని కడిగేయాలి. ఇలా రోజూ చేస్తున్నా కూడా ఈ సమస్య తగ్గుతుంది.

**కలబంద గుజ్జు..**

కలబంద గుజ్జులో సహజసిద్ధమైన యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఏర్పడే అల్సర్లను తగ్గిస్తాయి. కలబంద గుజ్జును కొద్దిగా తీసుకుని నోట్లో అల్సర్లపై నేరుగా రాయాలి. కాసేపు అయ్యాక నోట్లో నీళ్లు పోసుకుని పుక్కిలించి ఉమ్మేయాలి. ఇలా రోజుకు 3 నుంచి 4 సార్లు చేయాలి. దీని వల్ల నోట్లో ఉండే నొప్పి, అల్సర్లు తగ్గిపోతాయి. సాధారణంగా ఇలాంటి చిట్కాలను పాటిస్తే 3 లేదా 4 రోజుల్లో ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. కానీ వారం రోజులు దాటినా కూడా ఈ సమస్య తగ్గడం లేదంటే అప్పుడు చాలా బలమైన కారణం ఉండి ఉంటుందని అర్థం చేసుకోవాలి. దీనికి గాను డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. వారు అన్ని విధాలుగా పరిశీలించి సమస్యను గుర్తించి అందుకు తగిన విధంగా చికిత్సను అందిస్తారు. దీంతో నోట్లోని పుండ్లు తగ్గిపోతాయి.

# లివర్‌ను ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవాల్సిందే



లివర్ క్లీన్ అవ్వాలంటే వీటిని తీసుకోవాలి..! మన శరీరంలో అంతర్గతంగా ఉండే అవయవాల్లో అతి పెద్ద అవయవం లివర్. ఇది మన శరీరంలో సుమారుగా 500కు పైగా విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపించడం లివర్ ముఖ్యమైన పనుల్లో ఒకటి. మన శరీరంలో అంతర్గతంగా ఉండే అవయవాల్లో అతి పెద్ద అవయవం లివర్. ఇది మన శరీరంలో సుమారుగా 500కు పైగా విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపించడం లివర్ ముఖ్యమైన పనుల్లో ఒకటి. అయితే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, తాగే పానీయాలు, పలు ఇతర కారణాల వల్ల లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది. లివర్ పనితీరు మందగిస్తుంది. దీంతో లివర్ చేసే పనులను సక్రమంగా నిర్వహించలేకపోతుంది. దీని వల్ల అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతుంటాయి. ఇలా జరగకుండా ఉండాలంటే లివర్‌ను ఎప్పటికప్పుడు ఆరోగ్యంగా ఉంచుకోవాలి. అందుకు గాను లివర్‌ను క్లీన్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనికి పలు ఆహార పదార్థాలు ఉపయోగపడతాయి. వీటిని తినడం వల్ల లివర్ క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటుంది. ఎలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయి.

**వెల్లుల్లి..**

మనం వెల్లుల్లిని తరచూ వంటల్లో ఉపయోగిస్తుంటాం. వెల్లుల్లిలో ఆల్లిసిన్, సెలీనియం అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌లో పలు రకాల ఎంజైమ్‌లు యాక్టివేట్ అయ్యేలా చేస్తాయి. ఇవి లివర్‌లో ఉండే వ్యర్థాలతోపాటు శరీరంలోని వ్యర్థాలను సులభంగా బయటకు పంపుతాయి. దీంతో లివర్ క్లీన్ అవుతుంది. రోజూ ఉదయాన్నే పరగడుపునే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. బ్రోకలీ, కాలిఫ్లవర్, క్యాబేజీ వంటి కూరగాయల్లో పలు సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌లో ఉండే వ్యర్థాలను బయటకు పంపే ఎంజైమ్‌లను తయారు చేస్తాయి. అందువల్ల ఈ కూరగాయలను తింటుంటే మేలు జరుగుతుంది. దీని వల్ల శరీరంలోని వ్యర్థాలు సైతం సులభంగా బయటకు వెళ్లిపోతాయి.

**ఆకుకూరలు..**

పాలకూర వంటి ఆకుకూరల్లో క్లోరోఫిల్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. ఇది లివర్‌తోపాటు రక్తంలో ఉండే వ్యర్థాలను బయటకు పంపించడంలో ఎంతో మెరుగ్గా పనిచేస్తుంది. టాక్సిన్ల వల్ల శరీరానికి నష్టం జరగకుండా చూస్తుంది. కనుక ఆకుకూరలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. దీని వల్ల లివర్ డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. పసుపును కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. అయితే వంటలలో వేసే పసుపు మన శరీరానికి చాలా స్వల్ప మోతాదులో లభిస్తుంది. కనుక దీన్ని నేరుగా అందేలా చూసుకోవాలి. అందుకు గాను గోరు వెచ్చని పాలలో లేదా నీటిలో కాస్త పసుపు కలిపి తాగాల్సి ఉంటుంది. ఇక పసుపులో ఉండే కర్క్యుమిన్ అనే సమ్మేళనం శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటుంది. ఇది లివర్ కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. లివర్ పనితీరును మెరుగు పరుస్తుంది.

**సిట్రస్ ఫలాలు..**

సిట్రస్ ఫలాలైన నిమ్మ, మోసంబి, నారింజ వంటి పండ్లలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌లో ఎంజైమ్ లు యాక్టివేట్ అయ్యేలా చేస్తాయి. దీని వల్ల ఈ ఎంజైమ్‌లు లివర్ లో ఉండే వ్యర్థాలను బయటకు పంపి లివర్ క్లీన్ అయ్యేలా చేస్తాయి. దీంతోపాటు శరీరంలోని టాక్సిన్లు సైతం బయటకు పోతాయి. ఆరోగ్యంగా ఉంటారు. అలాగే వాల్ నట్స్‌ను తింటున్నా లివర్ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. వాల్ నట్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి లివర్‌ను క్లీన్ చేయడంలో ఎంతో సహాయం చేస్తాయి. వాల్ నట్స్‌లో ఉండే ఆర్జినైన్, గ్లూటాథియోన్ అనే సమ్మేళనాలు లివర్ కణాలను రక్షిస్తాయి. దీంతో లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ 2 కప్పుల గ్రీన్ టీని సేవిస్తున్నా కూడా లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. గ్రీన్ టీలో కాటెకిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి లివర్ కణాలను రక్షిస్తాయి. లివర్ శుభ్రం అయ్యేలా చేస్తాయి. కనుక గ్రీన్ టీని సేవిస్తుంటే ఉపయోగం ఉంటుంది. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల లివర్‌ను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# ఊపిరితిత్తుల క్యాన్సర్‌పై కొత్త అస్త్రం

**ఆశలు రేపుతున్న చైనా ఔషధం**

**ప్రమాదకరమైన స్మాల్-సెల్ లంగ్ క్యాన్సర్‌కు సరికొత్త చికిత్స**

**చైనా పరిశోధకుల ఆధ్వర్యంలో 4849 ఔషధంపై తొలి ప్రయోగాలు**

**దాదాపు 60 శాతం మందిలో వ్యాధిపై సానుకూల స్పందన**

**90 శాతానికి పైగా రోగులలో వ్యాధిని నియంత్రించినట్లు వెల్లడి**

**దుష్ప్రభావాలు కూడా తక్కువగానే ఉన్నట్టు తెలిపిన నిపుణులు**



ప్రమాదకరమైన ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకు ఆశలు రేకెత్తించే ఓ కొత్త అధ్యయనం వెలుగులోకి వచ్చింది. అత్యంత వేగంగా వ్యాపించే స్మాల్-సెల్ లంగ్ క్యాన్సర్ చికిత్స కోసం చైనా పరిశోధకులు అభివృద్ధి చేసిన ఓ కొత్త యాంటీబాడీ ఔషధం తొలి దశ క్లినికల్ ట్రయల్స్‌లోనే అద్భుతమైన ఫలితాలను కనబరిచింది. ఈ వ్యాధికి పరిమిత చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో ఈ కొత్త ఆవిష్కరణ వైద్య ప్రపంచంలో సరికొత్త ఆశలను నింపుతోంది.చైనాలోని షాన్‌డాంగ్ ఫస్ట్ మెడికల్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ లిన్లిన్ వాంగ్ నేతృత్వంలోని బృందం ఈ పరిశోధన నిర్వహించింది. 4849 అనే ఈ యాంటీబాడీ-డ్రగ్ కాంజుగేట్‌ను మొత్తం 54 మంది రోగులపై ప్రయోగించారు. క్యాన్సర్ కణాలపై ఉండే డీఎల్ఎల్3 అనే ప్రొటీన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ ఔషధాన్ని రూపొందించారు. పరిశీలనకు అర్హులైన 42 మంది రోగులలో ఈ ఔషధం దాదాపు 59.5 శాతం మందిలో క్యాన్సర్‌పై సానుకూలంగా స్పందించింది. అంతేకాకుండా, 90.5 శాతం మందిలో వ్యాధిని విజయవంతంగా నియంత్రించినట్లు పరిశోధకులు గుర్తించారు.ఈ అధ్యయనం ప్రకారం 2.4 మోతాదు తీసుకున్న రోగులలో స్పందన రేటు ఏకంగా 77.8 శాతంగా నమోదు కావడం గమనార్హం. ఈ ఔషధం వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు కూడా నియంత్రించగలిగే స్థాయిలోనే ఉన్నాయని పరిశోధకులు తెలిపారు. తెల్ల రక్త కణాల సంఖ్య తగ్గడం, రక్తహీనత, వికారం వంటి సాధారణ సమస్యలు కనిపించినప్పటికీ, వీటి కారణంగా ఎవరూ చికిత్సను మధ్యలో ఆపలేదని లేదా ప్రాణాపాయం కలగలేదని స్పష్టం చేశారు.ఈ ప్రోత్సాహకరమైన ఫలితాలను ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ లంగ్ క్యాన్సర్ 2025 ప్రపంచ సదస్సులో ప్రజెంట్ చేశారు. "ఈ ప్రాథమిక ఫలితాలు మాకు ఎంతో ధైర్యాన్ని ఇస్తున్నాయి. డీఎల్ఎల్3 పాజిటివ్ స్మాల్-సెల్ లంగ్ క్యాన్సర్ రోగులకు మంచి చికిత్సా విధానంగా మారే అవకాశం ఉంది" అని డాక్టర్ వాంగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఫేజ్ 2 ప్రయోగాలకు అవసరమైన మోతాదును నిర్ధారించే పనిలో ఉన్నామని, త్వరలోనే దీనిపై మరింత స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు.

# క్యాన్సర్‌ను ఎదుర్కొనే టీకాను అభివృద్ధి చేసిన రష్యా

**ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీ ఆధారంగా**

**'ఎంటర్‌మిక్స్' టీకా తయారీ**

**క్యాన్సర్ కణితుల పెరుగుదలను 80 శాతం వరకు తగ్గించినట్లు వెల్లడి**

**తొలుత పెద్దప్రేగు క్యాన్సర్‌పై ప్రధానంగా దృష్టి**

**మెదడు, చర్మ క్యాన్సర్లకు కూడా టీకాలపై పరిశోధనలు**




ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారి చికిత్సలో సరికొత్త ఆశలు రేకెత్తిస్తూ రష్యా శాస్త్రవేత్తలు కీలక ముందడుగు వేశారు. క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు ఒక సరికొత్త వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశామని, అది ప్రస్తుతం వాడుకకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. రష్యాకు చెందిన ఫెడరల్ మెడికల్ అండ్ బయోలాజికల్ ఏజెన్సీ (ఎఫ్ఎంబీఏ) ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది.'ఎంటర్‌మిక్స్' అని పేరు పెట్టిన ఈ వ్యాక్సిన్‌పై ఏళ్ల తరబడి పరిశోధనలు నిర్వహించినట్లు ఎఫ్ఎంబీఏ అధిపతి వెరోనికా స్క్వోర్ట్సోవా తెలిపారు. మూడేళ్ల పాటు జరిపిన ప్రీ-క్లినికల్ ప్రయోగాల్లో ఈ టీకా అద్భుతమైన ఫలితాలను ఇచ్చినట్లు ఆమె వివరించారు. ఈ వ్యాక్సిన్ అత్యంత సురక్షితమని, ఎంతో సమర్థవంతంగా పనిచేసిందని చెప్పారు. కొన్ని రకాల క్యాన్సర్లలో కణితుల పెరుగుదలను 60 శాతం నుంచి 80 శాతం వరకు తగ్గించిందని, ప్రయోగాలకు గురైన జీవుల మనుగడ రేటు కూడా గణనీయంగా మెరుగుపడిందని ఆమె పేర్కొన్నారు.కరోనా మహమ్మారి సమయంలో కొన్ని వ్యాక్సిన్లలో ఉపయోగించిన ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీనే ఈ క్యాన్సర్ టీకాలోనూ వినియోగించడం గమనార్హం. ఈ టెక్నాలజీ ద్వారా శరీరంలోని కణాలకు క్యాన్సర్ కణాలపై దాడి చేసేలా రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపించే ప్రోటీన్లను తయారు చేసేలా శిక్షణ ఇస్తారు. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్‌ను తొలుత పెద్దప్రేగు క్యాన్సర్ చికిత్స కోసం అందుబాటులోకి తీసుకురానున్నారు. దీనితో పాటు వేగంగా వ్యాపించే మెదడు క్యాన్సర్ (గ్లయోబ్లాస్టోమా), కంటి క్యాన్సర్ సహా కొన్ని రకాల చర్మ క్యాన్సర్లకు (మెలనోమా) కూడా వ్యాక్సిన్లను అభివృద్ధి చేసే పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.

# జలుబు త్వరగా తగ్గాలంటే...



ఆఫీసులకు వెళ్ళేటప్పుడు, ఆఫీసుల నుండి ఇళ్ళకు వచ్చేటప్పుడు వర్షాలు సడెన్ గా దాడి చేస్తున్నాయి. దానివల్ల తడవకుండా గమ్యం చేరుకోవడం కష్టమే. కొద్దిగా తడిచినా, వెంటనే జలుబు పట్టేస్తుంది. జలుబు రావడానికి ఎక్కువ సమయం అక్కర్లేదు గానీ, తగ్గడానికి మాత్రం చాలా టైం తీసుకుంటుంది. అంత తేలికగా వదలదు. జలుబు రాకుండా, లేదా త్వరగా వదిలేందుకు కొన్ని జాగ్రత్తలు, చిట్కాలు పాటిస్తే త్వరగా ఉపశమనం పొందొచ్చు.చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి, ఏ తిండి పదార్థాన్ని వస్తువులను తాకినా అదే చేత్తో ముక్కు తుడుచుకోవడం వల్ల జలుబు తీవ్రత అధికమవుతుంది. గుంపులలో, లేదా దుమ్ము, ధూళి వాతావరణం, లేదా ఏసీలో ఉండడం వల్ల కూడా జలుబు తీవ్రమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మామూలు నీళ్ళు, చల్లటి నీళ్ళ కంటే, గోరు వెచ్చని నీళ్లు తాగడం మంచిది. జలుబు వల్ల ఏర్పడిన గొంతు గరగర, చిరాకు కాస్త ఉపశమిస్తుంది.ఏసీలో, లేదా చల్లని వాతావరణంలో తప్పనిసరిగా ఉండవలసి వస్తే మాస్క్ వాడడం మంచిది. దానివల్ల దగ్గు, తుమ్ము సమయంలో మనద్వారా జలుబు వ్యాప్తి తగ్గుతుంది. మనకు కూడా ఆల్రెడీ ఉన్న జలుబుకి తోడు బయటి నుంచి వచ్చి నేరుగా ముక్కుపుటాల్లోకి వెళ్ళే గాలి తీవ్రత చిరాకు కలిగిస్తుంది. మనం ఉండే పరిసరాల్లో గాలి బాగా వచ్చేలా ఉండాలి. తలుపులు, కిటికీలు మూసేసీ, ఫ్యాన్లు ఆఫ్ చేసి ఉండొద్దు.జ్వరం వచ్చినప్పటి లాగా నోరు చేదుగా ఉండకపోయినా, ఏదీ తినాలనిపించక, ఏది చూసినా వెగటుగా అనిపిస్తుంది జలుబు వల్ల. అందుకని, వేపుళ్ళు, జంక్ ఫుడ్ లాంటి వాటి జోలికి అస్సలు పోవద్దు. చక్కటి ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలి. ఉదాహరణకు విటమిన్ సి (నారింజ, ఉసిరి), ప్రోటీన్లు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. అన్నిటికన్న ముఖ్యమైనది, శరీరానికి తగినంత విశ్రాంతినివ్వాలి. అప్పుడే శరీరం వైరస్‌తో పోరాడటానికి శక్తి పొందుతుంది. అప్పుడప్పుడు వేడి ఆవిరి పీల్చడం ఉపశమనం కలిగిస్తుంది. వేడి నీటిలో కాస్త ఉప్పు వేసి గొంతులో దాకా పోనిచ్చి బయటికి వదిలేయాలి. దాని ద్వారా జలుబు వల్ల గొంతులో కలిగే అనీజీనెస్ తగ్గుతుంది.

**చల్లటి పదార్థాలు, ఐస్ క్రీమ్, గ్యాస్ డ్రింక్స్ జోలికి అస్సలు పోవద్దు**

త్వరగా జలుబు తగ్గాలని చాలామంది చేసే పెద్ద పొరపాటు, యాంటి బయాటిక్స్ వాడడం. దాని ద్వారా తాత్కాలిక ఉపశమనం కలిగించినా, తరచుగా యాంటి బయాటిక్స్ వాడడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు కలుగుతాయో చెప్పలేం. అందువల్ల డాక్టర్ సలహా లేకుండా యాంటీబయోటిక్స్ వాడకూడదు.

# దేశంలో ఎవరెందుకు చనిపోతున్నారో తెలుసా..



హృదయ సంబంధిత వ్యాధుల వల్లే దేశంలో ఎక్కువ మంది చనిపోతున్నారని మీకు తెలుసా..? దాదాపు 31 శాతం మరణాలకు ఇవే ప్రధాన కారణమట. భారత రిజిస్ట్రార్ జనరల్ ఆధ్వర్యంలోని హృదయ సంబంధిత వ్యాధుల వల్లే దేశంలో ఎక్కువ మంది చనిపోతున్నారని మీకు తెలుసా..? దాదాపు 31 శాతం మరణాలకు ఇవే ప్రధాన కారణమట. భారత రిజిస్ట్రార్ జనరల్ ఆధ్వర్యంలోని మోడల్ రిజిస్ట్రేషన్ సర్వే సమర్పించిన తాజా డేటా ప్రకారం పలు ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. మరణ కారణాలపై వచ్చిన తాజా నివేదిక(2021-2023)లో దేశంలో అధిక మరణాలకు నాన్-కమ్యూనికబుల్ వ్యాధులు ప్రధాన కారణాలని తెలిపింది. మొత్తం మరణాలలో 56.7 శాతం వీటివల్లే సంభవిస్తున్నాయని వెల్లడించింది.సంక్రమిత, ప్రసూతి, పెరినాటల్, పోషకాహారలోపం వల్ల 23.4 శాతం మరణాలు కలుగుతున్నాయని సదరు నివేదిక చెబుతోంది. 2020-2022 కాలంలో సంబంధిత మరణాలు వరుసగా 55.7 శాతం, 24.0 శాతంగా ఉన్నాయని తెలిపింది.హృదయ సంబంధ వ్యాధులే అధిక మరణాలకి ప్రధాన కారణంగా ఉన్నాయని చెప్పిన నివేదిక.. దాదాపు 31 శాతం మంది ఈ కారణంగా చనిపోతే, తరువాత 9.3 శాతం మంది శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, 6.4 శాతం మంది ప్రాణాంతక, ఇతర నియోప్లాజమ్‌లు, 5.7 శాతం మంది శ్వాసకోశ వ్యాధులు కారణంగా ప్రాణాలు కోల్పోయారని చెప్పింది.29-30 ఏళ్ల వయస్కులు.. వాళ్ల జీవనశైలి కారణంగా హృదయ సంబంధ వ్యాధులకు గురై చనిపోతున్నారని సదరు నివేదిక చెబుతోంది. ఇక, 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల వారిలో మరణానికి అత్యంత సాధారణ కారణం ఆత్మహత్యలు.. తదితరాలని పేర్కొంది.ఇక, ఈ నివేదిక ప్రకారం మరణాలకి ఇతర కారణాలలో జీర్ణకోశ వ్యాధులు 5.3 శాతం, జ్వరాల కారణంగా 4.9 శాతం, ప్రమాదాల బారినపడి 3.7 శాతం, డయాబెటిస్ మెల్లిటస్ కారణంగా 3.5 శాతం, జెనిటూరినరీ వ్యాధుల కారణంగా 3.0 శాతం మంది చనిపోతున్నట్టు సదరు నివేదిక వెల్లడించింది. 10.5 శాతం మరణాలు వృద్ధాప్యం(70 ఏళ్లు, లేదా అంతకంటే ఎక్కువ) కారణంగా సంభవిస్తున్నాయని సదరు నివేదికలు చెబుతున్నాయి.

# పసిడి పరుగో పరుగు.. తొలిసారిగా రికార్డుస్థాయిలో రూ.1.07లక్షలకు..!

పసిడి ధరలు పరుగులు తీస్తున్నాయి. ఇటీవల వరుసగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. రోజురోజుకు సరికొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. తాజాగా మరోసారి సరికొత్తగా రికార్డు స్థాయికి చేరుకుంది. పసిడి ధరలు పరుగులు తీస్తున్నాయి. ఇటీవల వరుసగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. రోజురోజుకు సరికొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. తాజాగా మరోసారి సరికొత్తగా రికార్డు స్థాయికి చేరుకుంది. ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్ల సడలింపు, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అమెరికా ఆర్థిక వ్యవస్థ ఆందోళన మధ్య దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం ధరలు మరోసారి పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం రూ.1000 పెరిగి తులానికి రూ.1,07,070 చేరుకొని రికార్డు స్థాయికి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది.బంగారం ధరలు వరుసగా పెరుగడం ఇది ఎనిమిదో సారి. 22 క్యారెట్ల పసిడి ధర సైతం రూ.1000 పెరిగి తులానికి రూ.1,06,200 పెరిగింది. ఇక వెండి ధర కిలోకు




రూ.1,26,100 వద్ద స్థిరంగా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ఔన్సుకు ఆల్ టైమ్ హై 3,547.09 డాలర్లకు చేరింది. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు సడలింపు అంచనాలు, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యూఎస్ ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న ఆందోళనల మధ్య గోల్డ్ డిమాండ్ బలంగా డిమాండ్ ఉందని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. ఒపెక్ ప్లస్ ఈ వారం చివరలో సమావేశం కానున్నందున ప్రభావితం చేయవచ్చని.. డాలర్‌ను బలహీనపరిచే అవకాశం ఉందని.. బంగారానికి డిమాండ్ ఇవ్వొచ్చని పేర్కొన్నారు. వెంచురా కమోడిటీ అండ్ సీఆర్ఎం హెడ్ ఎన్ఎస్ రామస్వామి మాట్లాడుతూ.. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు కోతల అంచనాలు, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధానాలపై అనిశ్చితితో పసిడికి మద్దతు లభిస్తోందని తెలిపారు. ఇదిలా ఉండగా.. వెండి ధర 0.11 శాతం తగ్గి 40.84 డాలర్లకు చేరుకుంది. వడ్డీ రేటు కోతల అంచనాలతో బంగారం మద్దతు పొందే అవకాశం ఉందని.. బంగారం పెరుగుదలతో లాభాల బుకింగ్ ఉండబోదని రామస్వామి పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం రూ.1,06,970 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి రూ.95,050 వద్ద ట్రేడవుతున్నది. ఇక కిలో వెండి రూ.1.37లక్షలు పలుకుతున్నది

# బాలెనో, ఎర్టిగా వాహనాలు ప్రియం




మారుతి సుజుకీ..ఎర్టిగా, బాలెనో వాహన ధరలను 1.4 శాతం వరకు పెంచుతున్నట్టు ప్రకటించింది. ఈ రెండు మాడళ్లలో భద్రత ప్రమాణాలను మెరుగుపర్చడంలో భాగంగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను నెలకొల్పింది. మారుతి సుజుకీ..ఎర్టిగా, బాలెనో వాహన ధరలను 1.4 శాతం వరకు పెంచుతున్నట్టు ప్రకటించింది. ఈ రెండు మాడళ్లలో భద్రత ప్రమాణాలను మెరుగుపర్చడంలో భాగంగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను నెలకొల్పింది. దీంతో వీటి ధరలను పెంచాల్సి వచ్చిందని కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది.ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ బాలెనో రూ.6.7 లక్షల నుంచి రూ.9.92 లక్షల లోపు, ఎర్టిగా రూ.8.97 లక్షల నుంచి రూ.13.25 లక్షల లోపు లభించనున్నాయి

# పన్నులు పిండేస్తున్నారు.. గత 11 ఏండ్లలో 274 శాతం పెరుగుదల

కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు పన్నులతో ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తున్నది. 11 ఏండ్ల క్రితం గద్దెనెక్కిన ఈ ప్రభుత్వ పెద్దలు.. పన్ను పోటును మరింత పదునెక్కించారు మరి.

**దేశంలో ఏటా ప్రత్యక్ష పన్ను వసూళ్లు పైపైకి..**

వార్షిక వసూళ్లు రూ.7 లక్షల కోట్ల నుంచి 27 లక్షల కోట్ల వరకు ఎగిసిన వైనం

కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు పన్నులతో ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తున్నది. 11 ఏండ్ల క్రితం గద్దెనెక్కిన ఈ ప్రభుత్వ పెద్దలు.. పన్ను పోటును మరింత పదునెక్కించారు మరి. ఈ దశాబ్దానికిపైగా కాలంలో దేశంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఏకంగా 274 శాతం పెరిగిపోయాయంటే పన్నుల భారం ఏ స్థాయిలో ఎక్కువైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కాంగ్రెస్ నేతృత్వంలోని గత యూపీఏ సర్కారు హయాంలో చివరి ఆర్థిక సంవత్సరమైన 2013-14లో రూ.7.22 లక్షల కోట్లుగా ప్రత్యక్ష పన్నుల వసూళ్లుంటే.. గత ఆర్థిక సంవత్సరం (2024-25) రూ.27.03 లక్షల కోట్లుగా ఉన్నాయి.

**కొత్త పన్ను విధానంతో..**

కొత్త ఆదాయ పన్ను విధానంతో పన్ను మినహాయింపులు, కోతలకు తావు లేకుండా చేశారని కేంద్ర ప్రభుత్వంపై పలువురు ఆర్థిక నిపుణులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాత పన్ను విధానంలో సేవింగ్స్‌కు, పెట్టుబడులకు ప్రాధాన్యత ఉండేదని, దీంతో దేశం పొదుపు దిశగా నిర్మాణాత్మకంగా అడుగులేసిందని పేర్కొంటున్నారు. అయితే ప్రతీ బడ్జెట్‌లో పాత పన్ను విధానానికి స్వస్తి పలికేలా.. కొత్త పన్ను విధానంలోనే మార్పులు చేస్తున్నారని, ఇది సరికాదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. ఖజానాను నింపుకోవడానికి ప్రజలపై పన్నుల భారాన్ని మోపడం తగదని చెప్తున్నారు. నిజానికి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు కూడా ఏటేటా పెరుగుతూపోతున్న సంగతి విదితమే. దీంతో అటు ప్రత్యక్ష, ఇటు పరోక్ష పన్నుల్ని ప్రజానీకం నుంచి సర్కారు పిండుకుంటున్నట్టవుతున్నది.

**రిఫండ్స్ విషయానికొస్తే..**

ఈ 11 ఏండ్లలో రిఫండ్స్ కూడా 474 శాతం పెరిగినట్టు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు చెప్తున్నది. 2013-14లో రూ.83,008 కోట్లుగా ఉన్న రిఫండ్స్.. 2024-25లో రూ.4,76,743 కోట్లుగా ఉన్నట్టు తేలింది. 2014 నుంచి ఇప్పటిదాకా చూసినైట్టెతే ఐటీ రిటర్న్ దాఖలుచేసేవారు 133 శాతం పెరిగారు. 2024-25లో 8.89 కోట్లకుపైగా ట్యాక్స్‌పేయర్స్ ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నులను దాఖలు చేశారు. 2013-14లో 3.8 కోట్లుగానే ఉన్నారు. కాగా, గత 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10 వరకు రిఫండ్స్ అనంతరం నికర ప్రత్యక్ష




పన్నుల ఆదాయం రూ.73,893 కోట్లుగా ఉన్నది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10దాకా రూ.1.02 లక్షల కోట్లుగా నమోదైంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఈసారి రూ.6.65 లక్షల కోట్లుగా, పోయినసారి రూ.6.44 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏడాది క్రిందటితో పోల్చితే 3.17 శాతం పెరిగాయి

# ఐవోబీ వడ్డీరేట్ల తగ్గింపు




ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్(ఐవోబీ) రుణగ్రహీతలకు శుభవార్తను అందించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని పది బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్(ఐవోబీ) రుణగ్రహీతలకు శుభవార్తను అందించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని పది బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. తగ్గించిన రేట్లు వెంటనే అమలులోకి రానున్నట్లు బ్యాంక్ వెల్లడించిందిబ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఒక్కరోజు కాలపరిమితి కలిగిన రుణాలపై వడ్డీరేటును 8.25 శాతం నుంచి 8.15 శాతానికి దించిన సంస్థ..నెల రోజుల రుణాలపై ఎంసీఎల్ఆర్ 8.40 శాతానికి తగ్గించింది. అంతకుముందు ఇది 8.50 శాతంగా ఉన్నది. అలాగే మూడు, ఆరు, ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై పది బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో వడ్డీరేట్లు వరుసగా 8.55 శాతం, 8.80 శాతం, 9 శాతానికి దిగొచ్చాయి

# క్రెడిట్‌కార్డులు తెగ వాడేస్తున్నారు..!




తక్కువ వేతనాలు కారణమట..! దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరుగుతోంది. ఈ ఏడాది తొలి ప్రథమార్థంలో దేశవ్యాప్తంగా క్రెడిట్ కార్డుల ద్వారా జరిగిన లావాదేవీలు 15శాతం పెరిగినట్లు ఆర్‌బీఐ గణాంకాలు చెప్పాయి. ఇ-కామర్స్, ఫుడ్ డెలివరీతో పాటు ఇతర అవసరాల కోసం క్రెడిట్‌కార్డుల వినియోగం పెరిగినట్లు భావిస్తున్నారు. దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరుగుతోంది. ఈ ఏడాది తొలి ప్రథమార్థంలో దేశవ్యాప్తంగా క్రెడిట్ కార్డుల ద్వారా జరిగిన లావాదేవీలు 15శాతం పెరిగినట్లు ఆర్‌బీఐ గణాంకాలు చెప్పాయి. ఇ-కామర్స్, ఫుడ్ డెలివరీతో పాటు ఇతర అవసరాల కోసం క్రెడిట్‌కార్డుల వినియోగం పెరిగినట్లు భావిస్తున్నారు. బ్యాంకులు సైతం ఈఎంఐ ఆఫర్లు, క్యాష్‌బ్యాక్, రివార్డ్ పాయింట్ల పేరుతో ఆఫర్లు సైతం ఇస్తున్నాయి. తాజాగా ఓ అధ్యయనంలో కీలక విషయాలు వెల్లడయ్యాయి.క్కువ ఆదాయం ఉన్న వ్యక్తులు క్రెడిట్‌కార్డులపైనే ఎక్కువగా ఆధారపడుతున్నట్లు పేర్కొంది. థింక్ 360 ఏఐ అధ్యయనం ప్రకారం.. నెలకు రూ.50వేల కంటే తక్కువ జీతం ఉన్న వారిలో 93శాతం మంది క్రెడిట్‌కార్డులపై ఆధారపడుతున్నట్లు చెప్పింది. అదే సమయంలో స్వయం ఉపాధి పొందుతున్న 85శాతం మంది సైతం క్రెడిట్‌కార్డులపై ఆధారపడుతున్నట్లుగా అధ్యయనం వెల్లడించింది. ఇప్పుడు పే తర్వాత (బీఎన్‌పీఎల్) సేవలను 18శాతం స్వయం ఉపాధి, వేతన జీవులు 15శాతం మంది ఉపయోగిస్తున్నట్లు డేటా పేర్కొంది.ఈ అధ్యయనం రూ.20వేల మంది ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులపై నిర్వహించింది. ఈ సందర్భంగా థింక్ 360 ఏఐ ఫౌండర్, సీఈవో అమిత్ దాస్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న భారతదేశ క్రెడిట్ ల్యాండ్ స్కేప్‌లో క్రెడిట్‌కార్డులు, బీఎన్‌పీఎల్ ఇప్పుడు వేతన జీవులతో పాటు ఉపాధి పొందుతున్న వారికి ప్రతీ ఒక్కరికీ అవసరంగా మారాయన్నారు. పెరుగుతున్న ఫిన్ టెక్ కంపెనీలు డిజిటల్ లోన్ రెవల్యూషన్‌ను తీసుకువచ్చాయన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీలు రూ.92వేల కోట్లకుపైగా వ్యక్తిగత రుణాలు ఇచ్చాయి. ఇది మొత్తం రుణాల సంఖ్యలో 76శాతం ఉన్నట్లుగా సూచిస్తుందని పేర్కొన్నారు.

# చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం..




సోషల్ మీడియా ద్వారా యూజర్లు ఫిర్యాదు ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌బాట్ సవల్లో అంతరాయం ఏర్పడింది. సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. చాట్‌బాట్‌ను ఓపెన్ చేస్తుంటే.. ఎర్రర్ మెసేజ్‌లు వస్తున్నాయి. చాట్ హిస్టరీ లోడ్ అవ్వట్లేదు. దీనిపై యూజర్లు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు.డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. భారత్ సహా ఉత్తర అమెరికా, ఐరోపా, ఆసియా దేశాల్లోని యూజర్లు ఈ సమస్యలు ఎదుర్కొన్నారు. దాదాపు 82 శాతం మంది యూజర్లు చాట్‌జీపీటీ సేవలు పొందలేకపోతున్నారు. మొబైల్ యాప్, వెబ్ రెండింటిలోనూ ఈ సమస్యను ఎదుర్కొన్నట్లు యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అంతేకాదు లాగిన్, నెట్‌వర్క్ ఎర్రర్, యాప్ సంబంధిత ఇతర సమస్యలు కూడా ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. తాజా సమస్యపై 'ఓపెన్‌ఏఐ సంస్థ స్పందించింది. సమస్యను గుర్తించామని, దాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. చాట్‌జీపీటీ రికార్డ్ మోడ్, సోరా, కోడెక్స్ వంటి సేవల్లో అంతరాయం ఉన్నట్లు తెలిపింది

# భారత్‌లో టెస్లా ' మోడల్ కార్ల అమ్మకాలు..



రూ.59.89 లక్షల నుంచి ప్రారంభం ప్రపంచ కుబేరుడు

ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో తొలి షోరూంను ప్రారంభించిన విషయం తెలిసిందే.ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ )కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం (టెస్లా భారత్‌లో తొలి షోరూంను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇవాళ ఉదయం ముంబై నడిబొడ్డున ఉన్న బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లోని మేకర్ మ్యాక్సిటీ మాల్‌లో టెస్లా తన తొలి షోరూంను గ్రాండ్‌గా లాంచ్ చేసింది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది.భారత్‌లో (రియర్-వీల్ డ్రైవ్), లాంగ్-రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది.ఈ వాహనాలు చైనాలోని టెస్లా షాంఘై గిగాఫ్యాక్టరీ నుంచి దిగుమతయ్యాయి. ఈ వై మోడల్ వేరియంట్ ధరలు అమెరికాలో 44,990 డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09 లక్షలు)గా ఉన్నాయి. వీటితో పోలిస్తే భారత్‌లోనే ఈ వై మోడల్ ధరలు అధికం కావడం గమనార్హం. దిగుమతి సుంకం, లాజిస్టిక్స్ ఖర్చులే ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది

# యూజర్లకు గుడ్‌న్యూస్.. త్వరలో కొత్త సపోర్ట్ చాట్ ఫీచర్‌ను తీసుకురానున్న వాట్సాప్..!



ఐఓఎస్ యూజర్లకు వాట్సాప్ మరో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. స్పెషల్ సపోర్ట్ చాట్ ద్వారా ఏఐ యూజర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నది. ఈ కొత్త ఫీచర్ వాట్సాప్ యాప్ తాజా వెర్షన్‌లోకి రాగా.. రాబోయే వారాల్లో మిగతా యూజర్లందరికీ అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఐఓఎస్ యూజర్లకు వాట్సాప్ మరో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. స్పెషల్ సపోర్ట్ చాట్ ద్వారా ఏఐ యూజర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నది. ఈ కొత్త ఫీచర్ వాట్సాప్ యాప్ తాజా వెర్షన్‌లోకి రాగా.. రాబోయే వారాల్లో మిగతా యూజర్లందరికీ అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఈ సపోర్ట్ చాట్ కోసం మొదట వాట్సాప్ సెట్టింగ్‌లోకి వెళ్లాలి. అందులో హెల్ప్ బటన్‌పై క్లిక్ చేయాలి. అందులో హెల్ప్‌సెంటర్ బటన్‌పై క్లిక్ చేస్తే కాంటాక్ట్ అస్ ై క్లిక్ చేసి యాక్సెస్ చేయొచ్చు. దాంతో యూజర్లు అధికారిక వాట్సాప్ సపోర్ట్ ఖాతా అని సూచించే మెటా వేరిఫైడ్ బ్లూ టిక్‌తో కొత్త చాట్ విండో ఓపెన్ అవుతుంది.ఈ చాట్‌లో యూజర్లు అడిగే ప్రశ్నలన్నింటికీ సమాధానాలు ఇస్తుంది. ఈ సమాధానాలన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాత్రమే జనరేట్ చేస్తుంది. అయితే, ఈ సమాధానాల్లో కొన్ని తప్పు, లేదా అనుచిత సమాచారం ఉండవచ్చని నోటిఫికేషన్ వస్తుంది. ప్రతి సమాధానం కిందట %వీమ్ఖు ూ×% ఇండికేటర్, టైమ్‌స్టాంప్ సైతం ఉంటుంది. వినియోగదారులు తమ సమస్యలను నేరుగా టెక్ట్స్ ద్వారా, స్క్రీన్‌షాట్స్‌ల ద్వారా పంచుకోవచ్చు. రెస్పాన్స్ సైతం వేగంగా ఉంటుంది. ప్రతి చాట్‌కు ఒక సపోర్ట్ టికెట్ నెంబరు కూడా ఇస్తారు. ఈ ఫీచర్ తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. వినియోగదారుడు మానవ సహాయం కోరితే.. సహాయక సిబ్బంది జోక్యం చేసుకుంటారని పేర్కొంటూ యూజర్లకు ఓ ఆటోమేటెడ్ సందేశం కనిపిస్తుంది.

# జీఎస్టీలో ఇకపై రెండు స్లాబులే..
# కేంద్రం ప్రతిపాదనకు మంత్రుల బృందం ఆమోదం

వస్తువులు, సేవల పన్నువిధానాన్ని సవరించాలన్న కేంద్రం ప్రతిపాదనలకు మంత్రుల బృంద అంగీకరించింది. వస్తువులు, సేవల పన్ను విధానాన్ని సవరించాలన్న కేంద్రం ప్రతిపాదనలకు మంత్రుల బృందం (%+శీవీ%) అంగీకరించింది. 12, 28 శాతం శ్లాబులు తొలగించి 5, 18 శాతం శ్లాబులు మాత్రమే ఉంచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ మేరకు మంత్రుల బృందం ఆమోదం తెలిపింది.జీఎస్టీలో ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం పన్ను స్లాబులున్నాయి. మార్కెట్‌లోని దాదాపు అన్ని వస్తూత్పత్తులపై ఈ స్లాబుల ప్రకారమే పరోక్ష పన్నులు పడుతున్నాయి. అయితే, 5, 18శాతం స్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని, 12, 28 స్లాబ్‌లను తొలగించాలని కేంద్రం ప్రతిపాదించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ.. ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన కమిటీకి ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు ఆయా రాష్ట్రాల మంత్రులతో కూడిన బృందం తాజాగా ఆమోదం తెలిపింది. ఆల్ట్రా లగ్జరీ, సిన్ గూడ్స్ (సిగరెట్లు వంటివి)పై 40 శాతం పన్ను విధించడం కూడా కేంద్ర ప్రతిపాదనలో ఉందని యూపీ ఆర్థికమంత్రి సురేష్ కుమార్ ఖన్నా తెలిపారు. 12 శాతం స్లాబులోని 99 శాతం వస్తూత్పత్తులు 5 శాతంలోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం వస్తూత్పత్తులు 18 శాతంలోకి రానున్నట్లు తెలిసింది.ప్రస్తుతం జీఎస్టీలో కనీస పన్ను 5 శాతం స్లాబులో రోజువారీ నిత్యావసర వస్తూత్పత్తులున్నాయి. ఇక స్టాండర్డ్ గూడ్స్‌పై 12 శాతం, ఎలక్ట్రానిక్స్, ఆయా రకాల సేవలపై 18 శాతం, పొగాకు, ఇతర విలాసవంతమైన ఐటమ్స్‌పై గరిష్ఠంగా 28 శాతం పన్నులు పడుతున్నాయి. ఈ క్రమంలోనే అదనంగా పాన్ మసాలా, లగ్జరీ కార్లు తదితరాలపై జీఎస్టీ నష్టపరిహార సెస్సును కూడా విధిస్తున్నారు. జీఎస్టీ అమలుతో రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయానికి వాటిల్లుతున్న నష్టాలను భర్తీ చేయడానికే ఈ సెస్సు. అలాగే కొన్ని నిత్యావసరాలకు జీఎస్టీ మినహాయింపుండగా.. ప్రత్యేకంగా వజ్రాలు, సానబెట్టిన రత్నాలు, బంగారంపై 0.25 శాతం నుంచి 3 శాతం వరకు జీఎస్టీ విధిస్తున్నారు.ప్రజలకు లాభమెంత?ఇప్పుడున్న జీఎస్టీ స్లాబుల్లో 18 శాతం చాలా కీలకం. జీఎస్టీ వసూళ్లలో ఈ ఒక్క స్లాబు నుంచి వచ్చే ఆదాయం వాటానే 65 శాతంగా ఉన్నది. జీఎస్టీ 2.0లో ఈ స్లాబును యథాతథంగానే ఉంచుతుండటం గమనార్హం. అంటే ప్రస్తుతం ఈ స్లాబులో ఉన్న వస్తూత్పత్తుల ద్వారా ప్రభుత్వ ఖజానాకు వస్తున్న ఆదాయానికి ఢోకా లేదన్నమాట. ఫలితంగా వాటి వినియోగదారులకు ఇకపైనా ఏమాత్రం ప్రయోజనం ఉండదు. ఇప్పుడు ఎంతకు కొంటున్నారో.. కొత్త జీఎస్టీ విధానంలోనూ వాటి కోసం అంతే చెల్లించాల్సి ఉంటుంది. దీంతో మోదీ సర్కారు గొప్పగా జనాలపై జీఎస్టీ భారాన్ని తగ్గించబోతున్నామని, దీపావళి కానుక అంటూ ఊదరగొడుతుండటం అంతా ఉత్తదే. మెజారిటీ వినియోగదారులకు జీఎస్టీ స్లాబుల తగ్గింపు వల్ల ఒనగూరుతున్నదేమీ లేదన్నది తేటతెల్లమైపోయింది. అలాగే ప్రస్తుతం పేద, మధ్య తరగతి వర్గాలు కొంటున్న 5 శాతం స్లాబులోని వస్తూత్పత్తులపై పన్ను భారం అలాగే ఉంటుంది.ఇక పొగాకు, ఆన్‌లైన్ గేమింగ్స్, లగ్జరీ బైకులు, కార్లు ఇతర వస్తూత్పత్తులపై గరిష్ఠంగా 40 శాతం జీఎస్టీ ఉండనే ఉంటున్నది. దీంతో కొత్త జీఎస్టీ విధానం వచ్చి పన్ను స్లాబులు తగ్గినా




మొత్తం పన్ను భారం మాత్రం ఇప్పుడున్నట్టుగానే ఆయా కొనుగోలుదారులపై 88 శాతంగానే ఉంటుందన్న అంచనాలున్నాయి. దీంతో 12 శాతం, 28 శాతం స్లాబులను తీసేయడం వల్ల నష్టపోతున్న ఆదాయం అంతంత మాత్రమేనని పలువురు ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. నిజానికి జీఎస్టీ వసూళ్లలో ఇప్పుడు 12 శాతం స్లాబు ద్వారా 5 శాతం, 28 శాతం స్లాబు ద్వారా 11 శాతం ఆదాయమే వస్తున్నది. ఏదిఏమైనా కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ స్లాబుల తగ్గింపు జిమ్మిక్కులకు ఈ లెక్కలన్నీ నిదర్శనం. అలాగే బంగారం, వజ్రాలు, ఇతర విలువైన రత్నాలపై జీఎస్టీ యథాతథంగానే ఉండనున్నది. దీంతో స్థూలంగా జీఎస్టీ స్లాబుల సవరణతో సగటు సాధారణ వినియోగదారునికి కేంద్రంలోని మోదీ సర్కారు చేకూర్చే లబ్ధి ఏమీ లేదని తేలిపోయింది

# లక్షకు చేరువలో పుత్తడి



బంగారం ధరలు మళ్లీ భగ్గుమంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ అధికంగా ఉండటంతో దేశీయంగా ధరలు పుంజుకుంటున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ పదిగ్రాముల ధర రూ.710 అధికమై రూ.99 వేల నుంచి రూ.99,710కి చేరుకున్నది. హైదరాబాద్, జూలై 12: బంగారం ధరలు మళ్లీ భగ్గుమంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ అధికంగా ఉండటంతో దేశీయంగా ధరలు పుంజుకుంటున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ పదిగ్రాముల ధర రూ.710 అధికమై రూ.99 వేల నుంచి రూ.99,710కి చేరుకున్నది.అలాగే 22 క్యారెట్ కలిగిన గోల్డ్ ధర రూ.650 అధికమై రూ.91,400 పలికింది. అంతకుముందు ఇది రూ.90,750గా ఉన్నది. బంగారంతోపాటు వెండి ధరలు భారీగా పుంజుకున్నాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ అధికంగా ఉండటంతో కిలో వెండి రూ.4 వేలు అధికమై రూ.1.25 లక్షలకు చేరుకున్నది



# ‘సైమా ’లో సత్తా చాటిన ‘కమిటీ కుర్రోళ్లు’

‘సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ 2025’(సైమా) లో ‘కమిటీ కుర్రోళ్లు’ సినిమా సత్తా చాటింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెలకు, బెస్ట్ డెబ్యూ యాక్టర్ గా సందీప్ సరోజ్ కి సైమా అవార్డు వచ్చింది. నిర్మాతగా తొలి ఫీచర్ ఫిల్మ్‌తోనే నిహారిక టాలీవుడ్‌లో ఓ హిస్టరీని క్రియేట్ చేసినట్టు అయింది. ఈ మూవీకి యదు వంశీ డైరెక్టర్‌గా, ఎదురురోలు రాజు సినిమాటోగ్రఫర్‌గా, అనుదీప్ దేవ్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పని చేశారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్లపై పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మించిన ఈ చిత్రం గతేడాది ఆగస్ట్‌లో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం రూ. 24.5 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. దీంతో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక? అవార్డులను సొంతం చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో ‘కమిటీ కుర్రోళ్ళు’ చిత్రానికి జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా, దర్శకుడు యధు వంశీకి ఉత్తమ తొలి దర్శకుడిగా అవార్డులు సాధించిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గా గామా అవార్డుల్లోనూ ‘కమిటీ కుర్రోళ్లు’ సత్తా చాటింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెలకు, బెస్ట్ డెబ్యూ డైరెక్టర్‌గా యదు వంశీకి గామా అవార్డులు వచ్చాయి.

# హాట్ హాట్‌గా జూనియర్ ఐశ్వర్యారాయ్..

## స్నేహ ఉల్లాల్ మళ్లీ వచ్చేసింది..!

ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఒమన్ సుందరి స్నేహ ఉల్లాల్. మెస్మరైజింగ్ లుక్, మెరిసే కళ్లతో జూనియర్ ఐశ్వర్యారాయ్‌గా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ పలు తెలుగు చిత్రాల్లో నటించింది. తెలుగులో చివరగా 2013లో యాక్షన్ 3డీ మూవీలో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీ సినిమాలతో బిజీగా ఉంది. అయితే చాలా కాలంగా టాలీవుడ్‌లో కనిపించని ఈ బ్యూటీ తాజాగా బికినీలో అందాలు ఆరబోస్తూ నెట్టింట పోస్ట్ చేసిన ఫొటోలు హాట్ టాపిక్‌గా మారాయి. బ్లాక్ బికినీలో హాట్ హాట్‌గా హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. పిల్లి కళ్ల సుందరి స్నేహ ఉల్లాల్ డార్క్‌షేడ్స్‌లో మెస్మరైజ్ చేస్తూ నెటిజన్ల, కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తోంది. మియావ్ (పిల్లి కూత).. అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. అందాల హద్దులు చెరిపేసిన ఈ బ్యూటీ మరి తెలుగులో ఏదైనా సినిమా అనౌన్స్‌మెంట్ చేయనుందా..? ఏంటి అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.





### హాట్ హాట్‌గా జూనియర్ ఐశ్వర్యారాయ్.. స్నేహ ఉల్లాల్ మళ్లీ వచ్చేసింది..!

ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఒమన్ సుందరి స్నేహ ఉల్లాల్. మెస్మరైజింగ్ లుక్, మెరిసే కళ్లతో జూనియర్ ఐశ్వర్యారాయ్‌గా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ పలు తెలుగు చిత్రాల్లో నటించింది. తెలుగులో చివరగా 2013లో యాక్షన్ 3డీ మూవీలో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీ సినిమాలతో బిజీగా ఉంది. అయితే చాలా కాలంగా టాలీవుడ్‌లో కనిపించని ఈ బ్యూటీ తాజాగా బికినీలో అందాలు ఆరబోస్తూ నెట్టింట పోస్ట్ చేసిన ఫొటోలు హాట్ టాపిక్‌గా మారాయి. బ్లాక్ బికినీలో హాట్ హాట్‌గా హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. పిల్లి కళ్ల సుందరి స్నేహ ఉల్లాల్ డార్క్‌షేడ్స్‌లో మెస్మరైజ్ చేస్తూ నెటిజన్ల, కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తోంది. మియావ్ (పిల్లి కూత).. అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. అందాల హద్దులు చెరిపేసిన ఈ బ్యూటీ మరి తెలుగులో ఏదైనా సినిమా అనౌన్స్‌మెంట్ చేయనుందా..? ఏంటి అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.

## స్వాతిముత్యం డైరెక్టర్‌తో సంతోష్ శోభన్ కామెడీ ఎంటర్‌టైనర్



గోల్కొండ హైస్కూల్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై లీడ్ రోల్‌లో డెబ్యూ ఇచ్చి అందరినీ సర్‌ప్రైజ్ చేశాడు సంతోష్ శోభన్. కొత్తదనంతో కూడిన కథలను ఎంపిక చేసుకుంటూ ప్రేక్షకులకు వినోదాన్ని అందించే ప్రయత్నంలో ఎప్పుడూ ముందుంటాడు సంతోష్ శోభన్. అయితే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నా సంతోష్ శోభన్‌కు ఆశించిన స్థాయిలో బ్రేక్ మాత్రం పడటం లేదు. ఇదిలా ఉంటే ఈ యంగ్ యాక్టర్ స్వాతిముత్యం ఫేం లక్ష్మణ్ కే కృష్ణ డైరెక్షన్‌లో సినిమాకు సంతకం చేశాడు. లక్ష్మణ్ కే కృష్ణ చాలా రోజులకు సంతోష్ శోభన్‌కు సెట్టయ్యే కథాంశంతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నాడట. ఇంకా టైటిల్ ఫిక్స్ చేయని ఈ ప్రాజెక్ట్ వచ్చే నెలలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ చిత్రాన్ని 2026 వేసవిలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఉండబోతుందట. బెల్లంకొండ గణేశ్‌ను పరిచయం చేస్తూ తెరకెక్కించిన స్వాతిముత్యం విక్కీ డోనర్ లైన్‌లో సాగుతూ ప్రేక్షకుల నుంచి మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టుకుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సపోర్ట్‌తో సినిమా చాలా మంది ప్రేక్షకులకు రీచ్ అవ్వగా.. భావోద్వేగపూరిత అంశాలను హ్యాండిల్ చేయడంలో లక్ష్మణ్ కే కృష్ణ సక్సెస్ అయ్యాడనే చెప్పాలి. కాగా ఇదిలా ఉంటే సంతోష్ శోభన్ ఇప్పటికే మూడు సినిమాలను లైన్‌లో పెట్టాడు. కపుల్ ఫ్రెండ్లీ, జోరుగా హుషారుగా షికారు పోదామా సినిమాలతోపాటు మరో ప్రాజెక్ట్‌ను కూడా ఓకే చేశాడు.

# తమిళం, మలయాళ విజేతలు వీళ్లే!

దుబాయ్ వేదికగా ‘సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్’ (సైమా) వేడుక ఘనంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు తమిళ, మలయాళ చిత్రాలకు అవార్డులు అందజేశారు నిర్వాహకులు. కోలీవుడ్ నుంచి ఉత్తమ చిత్రంగా అమరన్, మలయాళం నుంచి ఉత్తమ చిత్రంగా ‘మంజుమ్మల్ బాయ్స్’ ఎన్నికయ్యాయి. ఇక తమిళ్‌లో ఉత్తమ నటి అవార్డ్‌ను అమరన్‌కు గాను సాయి పల్లవికి లభించింది. ఉత్తమ నటుడిగా ‘పృథ్వీరాజ్ సుకుమారన్’ (ది గోట్ లైఫ్) నిలిచాడు. తమిళంలో అమరన్, మహారాజా, లబ్బర్ పందు చిత్రాలకు, మలయాళంలో ది గోట్ లైఫ్ చిత్రానికి అత్యధిక అవార్డులు వచ్చాయి.




‘సైమా’ విజేతలు (కోలీవుడ్)
ఉత్తమ చిత్రం : అమరన్
ఉత్తమ దర్శకుడు: రాజ్ కుమార్ పెరియసామి(అమరన్)
ఉత్తమ నటి : సాయి పల్లవి(అమరన్)
ఉత్తమ విలన్ : అనురాగ్ కశ్యప్(మహారాజా)
ఉత్తమ సంగీత దర్శకుడు : జీవీ ప్రకాశ్ (అమరన్)
ఉత్తమ కమెడియన్ : బల శరవణన్(లబ్బర్ పందు)
ఉత్తమ నటుడు(క్రిటిక్స్) : కార్తి (మెయ్యజగన్)
ఉత్తమ నటి(క్రిటిక్స్): దుషారా విజయన్ (రాయన్)
ఉత్తమ దర్శకుడు(క్రిటిక్స్): నిథిలన్ సామినాథన్(మహారాజ)
ఉత్తమ నూతన దర్శకుడు: తమిళరాసన్(లబ్బర్ పందు)

‘సైమా’ విజేతలు (మాలీవుడ్)
ఉత్తమ చిత్రం : మంజుమ్మల్ బాయ్స్’
ఉత్తమ దర్శకుడు: బ్లెస్సీ (ది గోట్ లైఫ్)
ఉత్తమ నటి : ఊర్వశి(ఉళ్లోళుక్కు)
ఉత్తమ విలన్ : జగదీష్(మార్కో)
ఉత్తమ సంగీత దర్శకుడు : దిబు నినన్ థామస్(ఏఆర్ఎం)
ఉత్తమ కమెడియన్ : శ్యామ్ మోహన్(ప్రేమలు)
ఉత్తమ నటుడు(క్రిటిక్స్) : ఉన్ని ముకుందన్(మార్కో)
ఉత్తమ నూతన దర్శకుడు: జోజూ జార్జ్(పని)
ఉత్తమ నూతన నటుడు(క్రిటిక్స్) : కేఆర్ గోకుల్(ది గోట్ లైఫ్)

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332